




కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

సర్వదేవతా భజనలు





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు అందించటం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు వారికి గలవు,కనుక వారిని సంప్రదించగలరు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఊవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సర్వ దేవతా

భజనలు

సంపాదకులు :

పురాణపండ శ్రీచిత్ర

ఆలమూరు.



ప్రకాశకులు : ☎ 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,

కోటగుమ్మం, రాజమండ్రి -533 101.

2012 వెల రూ. 30-00

సర్వదేవతా భజనలు

సంపాదకులు :

పురాణపండ శ్రీచిత్ర

ఆలమూరు.

.

కాపీలకు :

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, రాజమండ్రి.

సర్వ దేవతా భజనలు

1. శ్రీగణేశ శ్రీగణేశ । శ్రీగణేశ పాహిమాం
జయగణేశ జయగణేశ । జయగణేశ రక్షమాం
ఓం గణేశ ఓం గణేశ । ఓం గణేశ పాహిమాం
శ్రీగణేశ శ్రీ గణేశ । శ్రీ గణేశ రక్షమామ్॥



2. గణేశ శరణం । శరణం గణేశ
వాగీశ శరణం । శరణం వాగీశ
విఘ్నేశ శరణం । శరణం విఘ్నేశ॥
మహేశ శరణం । శరణం మహేశ
రమేశ శరణం । శరణం రమేశ
సురేశ శరణం । శరణం సురేశ
గిరీశ శరణం । శరణం గిరీశ॥ ॥గణేశ!॥

3. గజాననా ఓం గజాననా ఓం । గజాననా ఓం గజవదనా
పాహిపాహి గజాననా ఓం । పావనరూపా గజాననా ఓం
పార్వతి తనయా గజాననా ఓం । పాపవినాశక గజాననా ఓం
నిత్యానందా గజాననా ఓం నిత్యనిరంజన గజాననా ఓం
ఈశ్వరపుత్రా గజాననా ఓం । సిద్ధివినాయక గజాననా ఓం
మూషికవాహన గజాననా ఓం । విఘ్న వినాశక గజాననా ఓం
ముక్తిదాయకా గజాననా ఓం । మునిజనవందిత గజాననా ఓం
ఆనందరూపా గజాననా ఓం । ఆశ్రితరక్షక గాజాననా ఓమ్॥

4. విఘ్నేశా తవచరణం । విఘ్నవినాశక మమశరణం
గంగాధరహర గౌరీమనోహర । గిరిజాతనయా తవచరణం
మూలాధారా మోదకహస్తా । మోక్షదాయకా తవచరణం
జ్ఞానాధారా జ్ఞానవినాయక । నటనవినోదా తవచరణమ్॥ ॥విఘ్నేశా!॥

5. సిద్ధివినాయక నమోనమో । పార్వతినందన నమోనమో
విఘ్నవినాశక నమోనమో । గిరిజానందన నమోనమో
ఆత్మారామా నమోనమో । ఆనందరూపా నమోనమో
భక్తవత్సలా నమోనమో । భవభయ మోచన నమోనమో॥ ॥సిద్ధి॥

6. జయలంబోదర పాహిమాం । జగదంబాసుత రక్షమాం
జయగణనాయక పాహిమాం । విఘ్నవినాశక రక్షమాం
జగత్రయాధిప పాహిమాం । జయగణనాథా రక్షమామ్॥

7. పాహిపాహి హే గజాననా । పార్వతినందన గజాననా
ఏకదంతా గజాననా । లంబోదర హే గజాననా
సూక్ష్మ నేత్రా గజాననా । అనంతరూపా గజాననా
చిన్మయముద్రా గజాననా । బోధనచతురా గజాననా
సచ్చిదానందా గజాననా । నిత్యానందా గజాననా॥ ॥పాహి॥

8. శ్రీగణనాయక నమోనమో । సిద్ధివినాయక నమోనమో
ఈశ్వరపుత్రా నమోనమో । విఘ్నవినాశక నమోనమో
మూషికవాహన నమోనమో । మునిజనవందిత నమోనమో
పార్వతి నందన నమోనమో । పాపవిమోచన నమోనమో
మోదకహస్తా నమోనమో । చామరకర్ణా నమోనమో
ఏకదంతా నమోనమో । ఏకనిరంజన నమోనమో
ఆనందరూపా నమోనమో । ఆశ్రితరక్షక నమోనమో
సర్వజనస్తుత నమోనమో । సర్వశుభప్రద నమోనమో॥ ॥శ్రీగణనాయక!॥

9. శంకరనందన గజవదనా । శాంతదయాపర గజవదనా
మూషికవాహన గజవదనా । మునిజనపూజిత గజవదనా
భక్తవ శంకర గజవదనా । భవభయ భంజన గజవదనా
ప్రణవస్వరూప గజవదనా । పాపవిమోచక గజవదనా ॥ ॥శంకరనందన॥

10. గౌరీనందన గజాననా । గిరిజా నందన నిరంజనా
పార్వతితనయా గజాననా । పాహిప్రభో మాం నిరంజనా
వేదవినాయక గజాననా । వాదవినాయక నిరంజనా
సిద్ధి వినాయక గజాననా । బుద్ధి వినాయక నిరంజనా
ఆది వినాయక గజాననా । శాంతివినాయక నిరంజనా॥ ॥గౌరీనదన॥

11. మహాగణపతే నమోస్తుతే । గిరిజానందన నమోస్తుతే
పార్వతిబాలక నమోస్తుతే । ఓంకారేశ్వర నమోస్తుతే
చిన్మయమూర్తీ నమోస్తుతే । మంగళమూర్తీ నమోస్తుతే॥ ॥మహాగణపతే॥

12. శివశివశంకర నమోనమో । శంభోశంకర నమోనమో
గిరిజా శంకర నమోనమో । గంగాధరహర నమోనమో
పార్వతివల్లభ నమోనమో । పరమదయాళో నమోనమో
కరిచర్మాంబర నమోనమో । కరుణాసాగర నమోనమో
ముక్తిదాయకా నమోనమో । మునిజన వందిత నమోనమో
ఆత్మరామా నమోనమో । ఆనందసారా నమోనమో
నాగాభరణా నమోనమో । నందివాహనా నమోనమో॥ ॥శివశివ...॥

13. శ్రీకృష్ణ చైతన్య ప్రభు నిత్యానంద
హరే రాం హరే కృష్ణ రాధే గోవింద॥

14. దత్తాత్రేయా తవచరణం । దత్తనాథా మమశరణం
అత్రికుమారా తవచరణం । అనంతరూపా మమశరణం
త్రిమూర్తిరూపా తవచరణం । త్రిగుణాతీతా మమశరణం
సచ్చిదానందా తవచరణం । సద్గురురూపా మమశరణం
బ్రహ్మానందా తవచరణం । బ్రహ్మస్వరూపా మమశరణమ్॥ ॥దత్తాత్రేయా॥

15. శివశివ సద్గురు మహదేవా । హరహర సద్గురు సదాశివా॥
జయజయ సద్గురు మహదేవా । భవభవ సద్గురు సాంబశివా॥ ॥శివశివ..॥

16. గోవింద జైజై । గోపాల జైజై
రాధారమణ హరి । గోవింద జైజై
పాండురంగ జైజై । పండరినాథ జైజై
పురాణపురుష జైజై । పుండరీకాక్ష జైజై
పావనమూర్తి జైజై । పరమదయాళో జైజై
భక్తవత్సలా జైజై । భవభయమోచన జైజై॥ ॥గోవింద..॥

17. శ్రీరాం జయరాం జయజయరామ ఓం॥
శ్రీరాం జయరాం జయజయరామ ఓం॥

18. శ్రీ నివాసా గోవిందా । శ్రీ వేంకటేశా గోవిందా
పాండురంగా గోవిందా । పండరినాథా గోవిందా
పురాణ పురుషా గోవిందా । పుండరీకాక్షా గోవిందా
వేణు విలోలా గోవిందా । విజయగోపాలా గోవిందా
నందకుమారా గోవిందా । నవనీతచోరా గోవిందా
రాధాకృష్ణా గోవిందా । సీతారామా గోవిందా॥ ॥శ్రీశ్రీనివాసా...॥

19. అచ్యుతం కేశవ రామనారాయణం
కృష్ణదామోదరం వాసుదేవం హరి
శ్రీధరం మాధవం గోపికా వల్లభం
జానకీ నాయకం రామచంద్రం భజే॥

20. దశరథనందన రామరామ । దశముఖమర్దన రామరామ
పశుపతిరంజన రామరామ । పాపవిమోచన రామరామ
మేఘశ్యామ రామరామ । రవికులసోమ రామరామ॥ ॥దశరథ...॥

21. రాధాకృష్ణా హేగోపాల్ । రాధామాధవ జయగోపాల్
బృందావన హేజయగోపాల్ । మురళీమనోహర హేగోపాల్

గీతాదాతా హేగోపాల్ । గీతాచార్యా జయగోపాల్
దేవకి తనయా హేగోపాల్ ‘ రాధావల్లభ జయగోపాల్॥

22. మురళీ మనోహర రాధేశ్యాం । గోపీవల్లభ మేఘశ్యాం
కృష్ణమురారీ రాధేశ్యాం । కరుణాసాగర మేఘశ్యాం
నందనందనా రాధేశ్యాం । నవనీత చోరా మేఘశ్యాం
విశ్వాధారా రాధేశ్యాం । రాధారమణా మేఘశ్యాం
దేవకినందన రాధేశ్యాం । కుంజవిహారీ మేఘశ్యాం
సచ్చిదానందా రాధేశ్యాం । సద్గురురూపా మేఘశ్యాం
గోవింద కృష్ణా రాధేశ్యాం । యదుకులదీపక మేఘశ్యాం
ముక్తిదాయకా రాధేశ్యాం । మునిజనవందిత మేఘశ్యాం
రాధేశ్యాం జయ రాధేశ్యాం । మేఘశ్యాం జయ మేఘశ్యామ్॥ ॥మురళి..॥

23. దీనోద్ధరణా రామహరే । దీనదయాళో కృష్ణహరే
రఘుకులతిలకా రామహరే । యదుకుల భూషణ కృష్ణహరే
దశరథనందన రామహరే । దేవకితనయా కృష్ణహరే
తాపసరంజన రామహరే । దానవభంజన కృష్ణహరే
జానకినాథా రామహరే । రుక్మిణివల్లభ కృష్ణహరే
వారధిబంధన రామహరే । మందరగిరిధర కృష్ణహరే
హనుమత్సేవిత రామహరే । అర్జునమిత్రా కృష్ణహరే

24. యమునాతీర విహారీ । బృందావన సంచారీ
గోవర్ధనగిరిధారీ । గోపాలకృష్ణ మురారీ
సరయూతీరవిహారీ । దండకవనసంచారీ
రావణకులసంహారీ । శ్రీరామచంద్ర ఖరారీ
మునిజనచిత్త విహారీ । బంధవిమోచన కారీ
సర్వలోక సంచారీ । సాధుజనావనధారీ॥

25. హరిబోల్ హరిబోల్ హరిహరిబోల్
ముకుంద మాధవ గోవిందబోల్
శివబోల్ శివబోల్ శివశివబోల్
గౌరీసమేత సాంబశివబోల్
హరబోల్ హరబోల్ హరహరబోల్
ఉమాసమేత శంభునాథ బోల్
రామబోల్ రామబోల్ రామరామబోల్
సీతాసమేత శ్రీరామచంద్రబోల్
కృష్ణబోల్ కృష్ణబోల్ కృష్ణకృష్ణబోల్
రాధాసమేత శ్రీరాధాకృష్ణబోల్

26. జయ రఘునందన - జయ జయరామ్।
వ్రజ గోపీప్రియ - రాధేశ్యామ్॥
జయతి శివాశివ - జానకిరామ్।
గౌరీశంకర - సీతారామ్॥ ॥జయ॥

27. సాంబసదాశివ సాంబశివా । శంభోమహాదేవ సాంబశివా
గౌరీమనోహర సాంబశివా । గంగాజటాధర సాంబశివా
చంద్రకళాధర సాంబశివా । హరహర శంభో సాంబశివా

28. ఆదిదేవా అనంతశయనా । శ్రీ శ్రీనివాస శ్రీవేంకటేశా
రఘుకులతిలకా శ్రీరామచంద్రా । సీతాపతే జయ శ్రీరామచంద్రా
పాపవిమోచన శ్రీపాండురంగా । పరమదయాకర శ్రీపాండురంగా
పండరినాథా శ్రీపాండురంగా । పురందర విఠలా శ్రీపాండురంగా

29. అయోధ్యవాసీ రామ్-ఆత్మనివాసీ రామ్
దశరథనందన రామ్-జయజయ జానకి జీవనరామ్
ఆరణ్యవాసీ రామ్-అహల్య మోచన రామ్
భక్తవత్సలా రామ్-జయజయ భద్రగిరీశా రామ్
పశుపతిరంజన రామ్-పాపవిమోచన రామ్
పతితపావన రామ్-జయజయ రాజీవలోచన రామ్

30. హరేరామ హరేరామ । రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ । కృష్ణ కృష్ణ హరేహరే
హరే విఠలా హరే విఠలా । విఠలా విఠలా హరేహరే
హరే రంగా హరేరంగా । రంగారంగా హరేహరే
గోవింద రాం రాం । గోపాల హరి హరి
ముకుంద రాం రాం । మురారి హరిహరి॥

31. గోపాలా బృందావనపాలా । గోపిలోలా గోకులబాలా
మురళీలోలా మునిజనపాలా । సురమునివందిత గోపాలబాలా
రాధాలోలా రమ్యసుచేలా । రాజిత వనమాలా గోపాలా
వేణువిలోలా విజయగోపాలా । ఆగమమూలా గోపాలా
నందకిషోరా నవనీతచోరా । మంజులభాషా మణిమయభూషా॥

32. విఠలా విఠలా । పాండురంగ విఠలా
పాండురంగ విఠలా । పండరినాథ విఠలా
పండరినాథా విఠలా । పురందర విఠలా
పురందర విఠలా । పుండరీక విఠలా॥

33. రఘుపతి రాఘవ రాజారాం । పతీతపావన సీతారామ్
సుందర మాధవ మేఘశ్యాం । గంగాతులసీ సాలగ్రాం
భద్రగిరీశా సీతారాం । భక్తవత్సల సీతారామ్
రామరామ జయ రాజారామ్। రామరామ జయ సీతారామ్॥



34. గోపాలా జయగోపాలా గోవిందా జయగోపాలా.
దేవకినందన గోపాలా దివ్యప్రభావా గోపాలా.
దానవఖండన గోపాలా దైత్యవిమర్దన గోపాలా.
కాళియమర్దన గోపాలా కంసవిదారక గోపాలా.
నందకుమారా గోపాలా నవనీతచోరా గోపాలా.
గోవర్ధనధర గోపాలా గోపీలోలా గోపాలా.
ఖండనధీరా గోపాలా పాండవ పాలక గోపాలా.
గీతాచార్యా గోపాలా కీర్తినిధానా గోపాలా.
పార్థసారథే గోపాలా పాపవిభంజన గోపాలా.



35. దశరథనందన రామారామా
దయాసాగరా రామారామా
దశముఖమర్దన రామారామా
దైత్యకులాంతక రామారామా
పశుపతి రంజన రామారామా
పాపవిమోచన రామారామా
లక్ష్మణ సేవిత రామారామా
లక్ష్మీ మనోహర రామారామా
సూక్ష్మస్వరూపా రామారామా
సుందరవదనా రామారామా

36. నారాయణ నారాయణ - జయ గోవిందహరే
నారాయణ నారాయణ - జయ గోపాలహరే॥

కరుణాపారావారా - వరుణాలయ గంభీరా
నవనీరద సంకాశా - కృతకలి కల్మషనాశా ॥నారా॥

యమునాతీర విహారా - తతకౌస్తుభమణిహారా
పీతాంబర పరిధానా - సురకళ్యాణ నిధానా ॥నారా॥

మంజుల సంభాషా - మాయామానుష వేషా!
రాధాధర మధురసికా - రజనీకర కులతిలకా ॥నారా॥

మురళీగాన వినోదా - వేదాన్త భూపాదా
బర్హి నిబర్హా పీడా - నవనాటక ఫణి క్రీడా ॥నారా॥

వారిజ భూషాభరణా - రాజీవ రుక్మిణి రమణా
జలరుహదళనిభనేత్రా - జగదారంభక సూత్రా ॥నారా॥
పాతక రజనీ సంహారా - కరుణాలయమా ముద్ధర
అఘ క్షయ సంసారే - కేశవ కృష్ణ మురారే ॥నారా॥
గోవర్ధన గిరి రమణా - గోపీ మానస హరణా
సరయూతీర విహారా - సజ్జన ఋషి మందారా ॥నారా॥
విశ్వామిత్ర మఖత్రాతా - వివిధ పరా సుచరిత్రా
ధ్వజ వజ్రాంకుశపాదా - ధరణిసుతా సహమోదా ॥నారా॥
నైశమగాన వినోదా - రక్షిత సుప్రహ్లాదా
భారతి యతివర శంకర - నామామృత మఖిలాంతర ॥నారా॥

37. సీతారామ్ సీతారాం । సీతారాం జయ సీతారామ్
శ్రీహరి మాధవ సీతారాం । సింధువిహారా సీతారామ్
పాహిపాహి శ్రీ సీతారాం । పన్నగశయన సీతారామ్
సురవర సన్నుత సీతారాం । సుగ్రీవపాలిత సీతారామ్
దశరథనందన సీతారాం । దశముఖమర్దన సీతారామ్
పశుపతి వందిత సీతారాం । పాపధ్వంసక సీతారామ్
గుహసంపూజిత సీతారాం । గురుస్వరూపా సీతారామ్
పావననామా సీతారాం । పతితపావన సీతారామ్
శాశ్వత గుణగణ సీతారాం । శబరీపూజిత సీతారామ్
వాలీనిగ్రహ సీతారాం । వారధిబంధన సీతారామ్
రావణసంహర సీతారాం । రాక్షసమర్దన సీతారామ్
మునిజనవందిత సీతారాం । ముక్తి దాయకా సీతారామ్॥

38. ఆయోధ్యవాసీ రామనమో । ద్వారకవాసా కృష్ణనమో
రఘుకులదీపక రామనమో । యదుకులదీపక కృష్ణనమో
దశరథనందన రామనమో । వసుదేవాత్మజ కృష్ణనమో
భరతాగ్రజ శ్రీరామ నమో । బలరామానుజ కృష్ణనమో
సీతావల్లభ రామనమో । రుక్మిణినాథా కృష్ణనమో
భరతానుగ్రహ రామనమో । భక్తానుగ్రహ కృష్ణనమో
హనుమత్సేవిత రామనమో । మునిజన వందిత కృష్ణనమో
వాలివిమర్దన రామనమో । కాళీయమర్దన కృష్ణనమో
వానర సేవిత రామనమో । వల్లభసేవిత కృష్ణనమో
భూపాలక శ్రీరామనమో । గోపాలక శ్రీకృష్ణనమో

సామగానప్రియ రామనమో । వేణుగానప్రియ కృష్ణనమో
శ్యామసుందర రామనమో । ప్రేమమందిరా కృష్ణనమో
దుర్జన భంజన రామనమో । అర్జునరంజన కృష్ణనమో
కనకాంబరధర రామనమో । కౌస్తుభమణిధర కృష్ణనమో
ఓంకారాత్మక రామనమో । ఓంకారప్రియ కృష్ణనమో
పాలయమాం శ్రీరామనమో । పాహిపాహి శ్రీకృష్ణనమో
రామనమో శ్రీరామనమో । కృష్ణనమో శ్రీకృష్ణనమో
రామనమో జయరామనమో । కృష్ణనమోజయకృష్ణనమో॥

39. నందనందనా గోవిందా । నవనీతచోరా గోవిందా
యశోద తనయా గోవిందా । యదుకులదీపక గోవిందా
పురాణపురుషా గోవిందా । పుండరీకాక్షా గోవిందా
వేణువిలోలా గోవిందా । విజయగోపాలా గోవిందా
సచ్చిదానందా గోవిందా । సద్గురురూపా గోవిందా
దుష్టశిక్షకా గోవిందా । శిష్టరక్షకా గోవిందా
రాధాలోలా గోవిందా । రుక్మిణినాథా గోవిందా
దీనోద్ధరణా గోవిందా । దీనదయాళో గోవిందా
ఆపద్బాంధవ గోవిందా । అనాథరక్షక గోవిందా
పాండురంగా గోవిందా । పండరినాథా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవతప్రియ గోవిందా
పాపవినాశన గోవిందా । పతితపావన గోవిందా॥

40. అయోధ్యవాసీ గోవిందా । హరినారాయణ గోవిందా
దశరథనందన గోవిందా । దయాంతరంగా గోవిందా
కౌసల్యాసుత గోవిందా । కరుణాసాగర గోవిందా
జానకిరమణా గోవిందా । జయజయరామ గోవిందా
అహల్య మోచన గోవిందా । నిగమోద్ధారా గోవిందా
మునిజన వందిత గోవిందా । ముక్తిదాయకా గోవిందా
అరణ్యవాసీ గోవిందా । అయోధ్య నిలయా గోవిందా
రావణ సంహర గోవిందా । రాక్షస మర్దన గోవిందా
భక్తవత్సలా గోవిందా । బంధ విమోచన గోవిందా॥

41. రామచంద్ర రఘువీర । రామచంద్ర రణధీర
రామచంద్ర రఘునాథ । రామాచంద్ర జగన్నాథ
రామచంద్ర మమబంధో । రామచంద్ర దయాసింధో
రామచంద్ర రఘురామ । రామచంద్ర పరంధామ॥

42. నందనందనా గోవిందా । నవనీతచోరా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవతప్రియ గోవిందా
వేణువిలోలా గోవిందా । విజయ గోపాలా గోవిందా
కృష్ణారామా గోవిందా । రామాకృష్ణా గోవిందా॥

43. శ్రీరామ జయరామ । జయ జయ రామా
జయ జయ రామా జానకిరామా
సీతారామా జయ రఘు రామా
అయోధ్యరామా ఆనందరామా
దశరథరామా జగదభిరామా
పావన రామా పాలక నామా
సీతారామా శ్రితగుణధామా
దశరథరామా రణబల భీమా॥

44. అఖిలాండేశ్వరి నమో నమో । అదిపారాశక్తి నమో నమో
రాజరాజేశ్వరి నమో నమో । శ్రీభువనేశ్వరి నమో నమో
ఓం జగజ్జననీ నమో నమో । ఓంకారేశ్వరి నమో నమో
త్రిలోక జననీ నమో నమో । దేవి మహేశ్వరి నమో నమో
శక్తి మహేశ్వరి నమో నమో । దుర్గా సరస్వతి నమో నమో
అన్నపూర్ణేశ్వరి నమో నమో । అంబపరమేశ్వరి నమో నమో॥

45. గురు మహరాజ గురుమహరాజ । పరబ్రహ్మ శ్రీ గురుమహరాజ
గురుమహరాజ గురుమహరాజ । నారాయణ శ్రీ గురుమహరాజ
పావనరూపా గురుమహరాజ పాపవినాశక గురుమహరాజ
పతిత పావనా గురుమహరాజ । పరమానంద గురుమహరాజ
శక్తిదాయకా గురుమహరాజ । ముక్తిదాయకా గురుమహరాజ
ఆశ్రమవాసా గురుమహరాజ । ఆశ్రితనేత్రా గురుమహరాజ
ఆనాథ నాథా గురుమహరాజ । ఆనందదాతా గురుమహరాజ
సచ్చిదానందా గురుమహరాజ । సద్గురురూపా గురుమహరాజ

46. శ్రీకృష్ణ చైతన్య ప్రభు నిత్యానంద
హరే కృష్ణ హరే రామ రాధే గోవింద
శ్రీరామ శ్రీకృష్ణ హరి భక్తపాలా
హరేరామ హరే కృష్ణ లక్ష్మీహృల్లోలా
శ్రీరామ శ్రీకృష్ణభువనైక పాలా
హరే రామ హరే కృష్ణ ఆనందలోలా
శ్రీకేశవాచ్యుత హరి మోక్షమూలమ్

హరేరామ హరే కృష్ణ వేదాంతమూలమ్
గోవింద గోపాల సుగుణాలవాలా
హరేరామ హరే కృష్ణ శ్రీ చిత్తలోలా
గోవర్ధనోద్ధార హరి గోపాలా
హరే రామ హరే కృష్ణ జయగోపాలా
శ్రీకృష్ణ గోవింద హరే మురారే
హే నాథ నారాయణ వాసుదేవ॥

47. కృష్ణం భజే శ్యామ కృష్ణం భజే । కృష్ణం భజే బాల కృష్ణం భజే
బృందావనాధీశ కృష్ణం భజే । నందాత్మజానంద కృష్ణం భజే
రాధామనోహర కృష్ణం భజే । సాధుజనోద్ధార కృష్ణం భజే
నీలఘనశ్యామ కృష్ణం భజే । నిత్యనిరంజన కృష్ణం భజే॥

48. దత్తం భజే గురుదత్తం భజే అత్రి అనసూయ పుత్రం భజే
దత్తం భజే అవధూతం భజే అత్రిముని పుత్ర గురుదత్తం భజే॥

49. రాధాకృష్ణ! జయ కుంజవిహారీ!
మురళీధర! గోవర్ధనధారీ!
శంఖ చక్ర పీతాంబరధారీ!
నారాయణ! శ్రీకృష్ణ! మురారీ! ॥రాధా॥

50 జైజై విఠలా పాండురంగా । జయ హరి విఠలా పాండురంగా
విఠలా విఠలా పాండురంగా । జయ హరి విఠలా పాండురంగా
భజేవిఠలా పాండురంగా – పరమదయాళూం పాండురంగా
హరేవిఠలా పాండురంగా – పండరినాథా పాండురంగా॥

51. నందలాలా యదునందలాలా । బృందావన గోవిందా లాలా
రాధాలోలా నందలాలా । రాధామాధవ నందలాలా
మురళీ మనోహర నందలాలా । మునిజన వందిత నందలాలా
గోవిందకృష్ణా నందలాలా । గోపాలకృష్ణా నందలాలా
గోపీకృష్ణా నందలాలా । గోపికనాథా నందలాలా
ఆనందబాలా నందలాలా । అనంతతేజా నందలాలా॥

52. జిస్ హాల్ మే జిస్ దేశ్ మే జిస్ వేష్ మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో
జిస్ కామ్‌మే జిస్ ధామ్‌మే జిస్ గాంవ్‌మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో
జిస్ సంఘ్ మే జిస్ రంగ్ మే జిస్ ఢంగ్‌మే రహో

రాధారమణ రాధారమణ రాధారమణ కహో
జిస్ యోగ్‌మే జిస్ భోగ్‌మే జిస్ రోగ్‌మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో

53. జయగోవిందా జయ నందలాలా
రాధాలోలా హరి గోపాలా
త్రిభువనపాలా దీనదయాలా
సూరదాస్ ప్రభు గిరిధరలాలా
మీరాకే ప్రభు మురళీలోలా
భక్తసఖా ప్రభు నందగోపాలా॥

54. పరమపవిత్రా పాండురంగా । పావనపురుషా పాండురంగా
దీనోద్ధారా పాండురంగా । దీనదయాళూ పాండురంగా
రామావతారా పాండురంగా । కృష్ణావతారా పాండురంగా
విఠలా విఠలా పాండురంగా । జయహరి విఠలా పాండురంగా
సచ్చిదానందా పాండురంగా । సద్గురురూపా పాండురంగా
పాండురంగా పాండురంగా । విఠల విఠల పాండురంగా॥

55. హరి నారాయణ గోవింద । అర్జునసారథి గోవిందా
పురుషోత్తమ హరి గోవింద । దేవకితనయా గోవిందా
పురాణ పురుషా గోవింద । పుండరీకాక్షా గోవిందా
భక్తపోషకా గోవింద । పండరినాథా గోవిందా
దుర్జన సంహార గోవింద । దశరథనందన గోవిందా
దీనజనావన గోవింద । హరినారాయణ గోవిందా॥

56. భక్తజనప్రియ పరమశివా । భవభయహరణా పరమశివా
గౌరీవల్లభ పరమశివా । గరళకంధరా పరమశివా
గంగాధర హర పరమశివా । కరుణాసాగర పరమశివా
ఫాలవిలోచన పరమశివా । పరమపావన పరమశివా
నాగాభరణా పరమశివా । నందివాహనా పరమశివా
మునిగణ రంజన పరమశివా । మోహవిభంజన పరమశివా
కైలాసాలయ పరమశివా । కైవల్యప్రదా పరమశివా
పన్నగభూషణ పరమశివా । పతితపావనా పరమశివా
నటరాజా హర పరమశివా । నర్తన సుందర పరమశివా॥

57. ముకుంద మాధవ గోవిందా । మురహర నగధర గోవిందా
వనమాలాధర గోవిందా । వైకుంఠాధిప గోవిందా

కమలావల్లభ గోవింద । కరిరాజప్రియ గోవిందా
కనకాంబరధర గోవిందా । కౌస్తుభ భూషణ గోవిందా
మాయాతీతా గోవిందా । మన్మథజనకా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవతప్రియ గోవిందా॥

58. యశోదనందన కృష్ణా కృష్ణా। యదుకులభూషణ కృష్ణా కృష్ణా
నందతనూభవ కృష్ణా కృష్ణా। నవనీతచోరా కృష్ణా కృష్ణా
కాళీయమర్దన కృష్ణా కృష్ణా। కంససంహారా కృష్ణా కృష్ణా
రాధానాథా కృష్ణా కృష్ణా। రాజీవాక్షా కృష్ణా కృష్ణా
అక్రూరప్రియ కృష్ణా కృష్ణా। ఆశ్రిత వరదా కృష్ణా కృష్ణా
కుచేలమిత్ర కృష్ణా కృష్ణా। కువలయ మర్దన కృష్ణా కృష్ణా
పాండవరక్షక కృష్ణా కృష్ణా। పాపవినాశక కృష్ణా కృష్ణా
ద్వారక నిలయా కృష్ణా కృష్ణా। దామోదర శ్రీకృష్ణా కృష్ణా
యమునా తటచర కృష్ణా కృష్ణా। అర్జున సారథి కృష్ణా కృష్ణా
గీతాచార్యా కృష్ణా కృష్ణా। గీర్వాణార్చిత కృష్ణా కృష్ణా
మునిజన భావిత కృష్ణా కృష్ణా। మోహనరూపా కృష్ణా కృష్ణా॥

59. శ్రీకృష్ణ గోవింద హరే మురారే
హే నాథ నారాయణ వాసుదేవ॥

60. భజగోపాలా భజగోపాలా మురళీ మనోహర భజ గోపాలా
నందలాలా జయ నందలాలా రాధావల్లభ నందలాలా
మోహన మురళీగాన విలోలా జై గిరిధర జై గోపాలా
గిరిధర గోపాలా జైగిరిధర గోపాలా హేగిరిధర గోపాలా॥

61. దశరథ నందన రామహరే । దేవకి తనయా కృష్ణ హరే
దైత్యకులాంతక రామహరే దానవ మర్దన శ్యామహరే
మునిజన నందిత రామహరే । బుధజన సేవిత శ్యామహరే
విపిన విహారీ రామహరే । గోవర్ధనధారీ శ్యామ హరే
సీతారామా రామ హరే । రాధాకృష్ణా శ్యామ హరే॥

62. ప్రేమ ముదిత మన్ సే కహో రామరామరామ్ – శ్రీరామ రామ రామ్
పాప్‌మిటే దుఃఖ్ కటే ఏక్ రామనామ్
భవసముద్ర సుఖద నావ ఏక రామనామ్
పరమశాంత సుఖనిధాన మంత్ర రామనామ్
నిరాధార్ కో ఆధార్ ఏక్ రామనామ్
పరమగోప్య పరమ దివ్య మంత్ర రామనామ్

సంత్ హృదయ సదా వసత ఏక్ రామనామ్
మాతపితా బంధు సఖా సబ్ హి రామనామ్
భక్తజన్ కా జీవనధన ఏక్ రామనామ్॥

63. దశరథనందన జానకిరామా । దశముఖ మర్దన సీతారామా
తాపస రంజన జానకిరామా । దానవ భంజన సీతారామా
కౌసల్యాసుత జానకి రామా । అయోధ్యవాసా సీతారామా
భక్తజనావన జానకిరామా । భవభయ హరణా సీతారామా
ఆర్తి నివారణ జానకిరామా । ఆశ్రిత రక్షక సీతారామా॥

64. రాధారమణా మదన మోహన । బృందావనా చంద్రకృష్ణా
సాధుజనాధార కృష్ణా । సర్వభూత నిలయ కృష్ణా
సర్వగుణాతీత కృష్ణా । మోక్షప్రదాత కృష్ణా
ఆనందసార కృష్ణా । అమిత దయాపూర్ణ కృష్ణా
అఖిలలోక వ్యాపి కృష్ణా । సర్వజనాధార కృష్ణా
వేదాంతవేద్య కృష్ణా । నాదానుమోదా కృష్ణా
వనమాలధారీ కృష్ణా । కైవల్యధామ కృష్ణా॥

65. ముకుంద మాధవ జయగోపాలా । దేవకీనందన జయ గోపాలా
మురళి మనోహర జయగోపాలా । శ్యామసుందరా జయ గోపాలా
నందకిశోరా జయగోపాలా । నవనీతచోర జయగోపాలా
మునిజన వందిత జయగోపాలా । మోక్షప్రదాయక జయ గోపాలా॥

66. ఓం శివాయ నమ ఓం నమశ్శివాయ
ఓం మృత్యుంజయాయ నమ ఓం నమశ్శివాయ
ఓం త్ర్యంబకాయ నమ ఓం నమశ్శివాయ
ఓం లింగేశ్వరాయ నమ ఓం నమశ్శివాయ
ఓం జగదీశ్వరాయ నమ ఓం నమశ్శివాయ
ఓం సర్వేశ్వరాయ నమ ఓం నమశ్శివాయ
ఓం పరమేశ్వరాయ నమ ఓం నమశ్శివాయ॥

67. సర్వమంగళనామా సీతారామా రామా
సర్వవినుత శాంతిదాతా రామారామా
సాకేతపురనివాసా సీతారామా రామా
లోకేశా బహురూపవిలాసా కోదండారామా
రామకృష్ణ గోవింద నారాయణ కృష్ణరామ గోవింద నారాయణ॥

68. శారదే శారదే । తవ శరణం తవ శరణం
పుస్తకహస్తే శారదే । వీణాపాణీ శారదే

విద్యాదాయిని శారదే । విమలాస్వరూపిణి శారదే
వీణావినోదిని శారదే । వరప్రదాయిని శారదే॥

69. అనాథరక్షక సదాశివా । దీనబంధో సదాశివా
ఆదిదేవా సదాశివా । కైలాసవాసా సదాశివా
ముక్తి దాయకా సదాశివా । గిరిజారమణా సదాశివా
నందివాహనా సదాశివా । గిరిజారమణా సదాశివా
త్రాహి త్రాహి సదాశివా । పాహి పాహి సదాశివా
హర హర హర హర సదాశివా । హర ఓం హర ఓం సదాశివా॥

70. శంభో మహాదేవ సదాశివా । అంబుజనయనా నారాయణా
పన్నగభూషణ సదాశివా । పన్నగ శయనా నారాయణా
కైలాసవాస సదాశివా । వైకుంఠవాసా నారాయణా
గౌరీసమేతా సదాశివా । లక్ష్మీసమేతా నారాయణా
పార్వతి రమణా సదాశివా । పాపవిమోచన నారాయణా
అనాథరక్షక సదాశివ । ఆపద్బాంధవ నారాయణా॥

71. కృష్ణానంత ముకుంద మురారే
వామన మాధవ గోవిందా
శ్రీధర కేశవ రాఘవ విష్ణో
లక్ష్మీనాయక నరసింహా॥

72. హరి నారాయణ దురిత నివారణ
పరమానంద సదాశివ శంభో
భక్తజనప్రియ పంకజలోచన
నారాయణ తవ దాసోహమ్ ॥హరి॥

సదానంద హరి సాధుసంత్రాణా
సర్వవ్యాపక నారాయణా
పతితపావనా జగజ్జీవనా
పరమ కల్యాణా నారాయణా ॥సదా॥



అన్నమాచార్య కీర్తనలు

1. రాగం : భూపాలు తాళం : ఖండచాపు

పల్లవి : విన్నపాలు వినవలె - వింత వింతలు
అ.ప: పన్నగపు దోమతెర - పైకెత్తవేలయ్యా ॥విన్న॥

1చర: తెల్లవారు జామెక్కె - దేవతలు మునులు
అల్లనల్ల నంతనింత - నదిగోవారే
చల్లని తమ్మిరేకులు - సారసపుగన్నులు
మెల్ల మెల్లనె విచ్చి - మేలుకొనవేలయ్యా. ॥విన్న॥

2చర: గరుడ కిన్నరయక్ష - కామినులు గములై
విరహపుగీతములఁ - వింతాలాపాల
పరిపరివిధముల - పాడేరు సన్నిధిలో
సిరిమొగము దెరచి - చిత్తగించవేలయ్యా. ॥విన్న॥

3చర: పొంకపు శేషాదులు తుం-బురునారదాదులు
పంకజభవాదులు నీ - పాదాలు చేరి
అంకెలనున్నారు లేచి - అలమేలుమంగను
వేంకటేశుడా రెప్పలు - విచ్చి చూచి లేవయ్యా ॥విన్న॥

2. రాగం: శంకరాభరణం తాళం: ఆది

పల్లవి: అలరులు గురియఁగ - నా డెనదే
అలకలఁగులుకుల - నలమేలుమంగా ॥అలరు॥

1చర: అరవిరి సొబగుల - నతివలు మెచ్చఁగ
అర తెర మరుగున - నాడెనదే
వరుసగ పూర్వదు - వాళపు తిరుపుల
హరిఁగరగింపుచు - నలమేలుమంగా ॥అలరు॥

2చర: మట్టపు మలపుల - మట్టెల కెలపుల
తట్టెడి నడపుల - దాటెనదే
పెట్టిన వజ్రపు - పెండెపు దళుకులు
అట్టిటు చిమ్ముచు - నలమేలుమంగా ॥అలరు॥

3చర: చిందుల పాటల - శిరిపొలయాటల
అందెల మ్రోతల - నాడె నదే
కందువ తిరువెం - కటపతి మెచ్చఁగ
అందపు తిరువుల - నలమేలుమంగ ॥అలరు॥

3. రాగం: అఠాణా తాళం: ఆది

పల్లవి: కలగక నడవరో - కొమ్మలారా
జలజల రాలేను - జాజులు మాయమ్మకు ॥కులుక॥

1చర: ఒయ్యన మేను గదలీ - నొప్పుగా నడవరో
గయ్యాళి శ్రీపాదతాఁకు - కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారి - భారపు గుబ్బల మీఁద
అయ్యో చెమరించె మా - యమ్మకు నెన్నుదురు. ॥కులుక॥

2చర: చల్లెడి గంధపొడిమై - జారీ నిలువరో
పల్లకి వట్టిన ముద్దు - బడఁతులార
మొల్లమైన కుందనపు - ముత్యాల కుచ్చులదర
గల్లనుచుఁగంకణాలు - గదలీమాయమ్మకు. ॥కులుక॥

3చర: జముళి ముత్యాల తోడి - చమ్మాళిగ లిడరో
రమణికి మణుల - నారతు లెత్తరో
అమరించి కౌఁగిట - నలమేలు మంగనిదె
సమకూడె వేంకటేశ్వరుఁడు మాయమ్మకు ॥కులుక॥

4 రాగం: అభేరి తాళం: ఖండచాపు

పల్లవి: పలుకుఁదేనెల తల్లి - పవళించెను
అ.ప: కలికి తనముల విభుని - గలసినది గాన. ॥పలుక॥

1చర: నిగనిగని మోముపై - నెఱులు గెలఁకులఁజెదర
పగలైన దాఁకఁ జెలి - పవళించెను
తెగని పరిణతులతో - తెల్లవారినదాఁక
జగదేకపతి మనసు - జట్టిగొనెఁగాన. ॥పలుక॥

2చర: కొంగు జారిన మెఱుఁగు - గుబ్బ లొలయఁగఁదరుణి
బంగారు మేడపై - బవళించెను
చెంగలువ కనుఁగొనలఁ - సింగారములొలఁక
అంగజ గురునితోడ - నలసినదిగాన. ॥పలుక॥

3చర: మురిపెంపు నటనతో - ముత్యాల మలఁగు పై
పరవశంబునఁదరుణి - పవళించెను
తిరు వేంకటాచలా - ధిపుని కౌఁగిటఁగలసి
అరవిరై నను జెమట - నంటినదిగాన. ॥పలుక॥

5 రాగం:మోహన తాళం:ఆది

పల్లవి: చేరి యశోదకు - శిశువితఁడు
ధారుణి బ్రహ్మకు - దండ్రియు నితడు. ॥చేరి॥

1చర: సొలసి చూచినను - సూర్య చంద్రులను
లలి వెద చల్లెడు - లక్షణుడు
నిలిచిన నిలువున - నిఖిల దేవతల
కలిగించు సురల - గనివో యితఁడు ॥చేరి॥

2చర: మాటలాడినను - మరి యజాండములు
కోటులు వొడమేటి - గుణరాశి
నీటగు నూర్పుల - నిఖిల వేదములు
చాటువ నూరేటి - సముద్ర మితఁడు ॥చేరి॥

3చర: ముంగిటఁ బొలసిన - మోహన మాత్మలఁ
బొంగించే ఘన - పురుషుఁడు
సంగతి మావంటి - శరణాగతులకు
అంగము శ్రీవేంకటా - ధిపుఁ డితఁడు. ॥చేరి॥

6 రాగం: కురంజి తాళం: ఆది

పల్లవి: ముద్దుగారే యశోద - ముంగిటి ముత్యము వీఁడు
దిద్దరాని మహిమల - దేవకీ సుతుఁడు ॥ముద్దు॥

1చర: అంత నింత గొల్లెతల - అరచేతి మాణిక్యము
పంతమాడే కంసుని - పాలి వజ్రము
కాంతుల మూఁడు లోకాలఁగరుడపచ్చఁబూస
చెంతల మాలోనున్న - చిన్నికృష్ణుడు ॥ముద్దు॥

2చర: రతికేళి రుక్మిణికి- రంగు మోవి పగడము
మితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖ చక్రాల - సందుల వైడూర్యము
గతియై మమ్ము - గాచేటి కమలాక్షుడు. ॥ముద్దు॥

3చర: కాళింగుని తలలపై - గప్పిన పుష్యరాగము
యేలేటి శ్రీవేంకటాద్రి - యింద్రనీలము
పాలజలనిధిలోనఁ - బాయని దివ్యరత్నము
బాలునివలెఁ దిరిగేఁ - బద్మనాభుఁడు ॥ముద్దు॥

7 రాగం: మధ్యమావతి తాళం: రూపక

పల్లవి: నారాయణతే - నమో నమో
నారద సన్నుత - నమో నమో ॥నారా॥

1చర: మురహర భవహర - ముకుంద మాధవ
గరుడ గమన పంకజనాభ

పరమపురుష భవబంధ విమోచన
నరమృగశరీర - నమో నమో ॥నారా॥

2చర: జలధిశయన రవి - చంద్రవిలోచన
జలరుహభవనుత - చరణయుగ
బలిబంధన గోపవధూవల్లభ
నలినోదర తే - నమో నమో ॥నారా॥

3చర: ఆదిదేవ సకలాగమపూజిత
యాదవకుల మోహనరూప
వేదోద్ధర శ్రీవేంకటనాయక
నాదప్రియతే - నమో నమో. ॥నారా॥

8 రాగం: ఆరభి తాళం: త్రిపుటచాపు

పల్లవి: శరణు శరణు సురేంద్ర సన్నుత - శరణు శ్రీసతివల్లభా
శరణు రాక్షసగర్వ సంహార - శరణు వేంకటనాయకా
శరణు శరణు హరే.

1చర: కమలధరుఁడును కమలమిత్రుడు - కమలశత్రుడు పుత్రుఁడు
క్రమముతో మీకొలవు కిప్పుడు-
కాచినారెచ్చరికయా - కొలచినా రెచ్చరికయా ॥శర॥

2చర: అనిమిషేంద్రులు మునులు దిక్పతు -
లమర కిన్నర సిద్ధులు
ఘనతతో రంభాదికాంతలు-
కాచినా రెచ్చరికయా కొలచినా రెచ్చరికయా. ॥శర॥

3చర: నిన్నుఁగన ప్రహ్లాద ముఖ్యులు -
విన్నపము వినవయ్య తిరుపతి -
వేంకటాచల నాయకా
విజయ వేంకటనాయాకా
శరణు శరణు హరే. ॥శర॥

9 రాగం: నాదనామకిర్యా తాళం: ఆది

పల్లవి: తందనాన అహి - తందనాన పురె
తందనాన భళా - తందనాన ॥తంద॥

1చర: బ్రహ్మ మొకటె పర - బ్రహ్మ మొకటె పర
బ్రహ్మ మొకటే పరబ్రహ్మ మొకటే ॥తంద॥

2చర: కందువగు హీనాధికము లిందు లేవు
అందరికి శ్రీహరే - అంతరాత్మ

ఇందులో జంతుకుల - మంతా నొకటే
అందరికి శ్రీహరే - అంతరాత్మ ॥తంద॥

3చ: నిండార రాజు నిద్రించు - నిద్రయు నొకటే
అంటనే బంటునిద్ర - అదియు నొకటే
మెండైన బ్రహ్మణుండు - మెట్టుభూమి యొకటే
చండాలుం డుండేటి - సరిభూమి యొకటే ॥తంద॥

4చ: కడగి యేనుగు మీద కాయు యెండొకటే
పుడమి శునకము మీద బొలయు నెండొకటే
కడుపుణ్యులను పాపకర్ములను సరిగాన
జడియు శ్రీ వేంకటేశ్వరుని నామమొకటే ॥తంద॥

10 రాగం: ముఖారి తాళం: ఆది

పల్లవి: బ్రహ్మ కడిగిన - పాదము
బ్రహ్మము తానెనీ - పాదము ॥బ్రహ్మ॥

1చ: చెలంగి వసుధం గొలచిన దీపాదము
బలి తల మోపిన - పాదము
తలంకక గగనము - తన్నిన పాదము
బలరిపుం గాచిన - పాదము ॥బ్రహ్మ॥

2చ: కామిని పాపము - కడిగిన పాదము
పాముతలనిడిన పాదము
ప్రేమతో శ్రీసతి - పిసికెడి పాదము
పామిడి తురగపు - పాదము ॥బ్రహ్మ॥

3చ: పరమ యోగులకు - పరిపరి విధముల
వరమొసగెడి నీ - పాదము
తిరువేంటగిరి - తిరమని చూపిన
పరమ పదము నీ - పాదము ॥బ్రహ్మ॥

11 రాగం: హిందోళం తాళం: ఆది

పల్లవి: కొండలలో నెలకొన్న కోనేటిరాయడు వాడు
కొండలంత వరములు గుప్పెడువాడు - ॥కొండ॥

1చ: కుమ్మరి దాసుడైన కురువరచి నంబి
యిమ్మన్న వరములెల్ల నిచ్చినవాడు
దొమ్ములు సేసినయట్టి తొండమాన్ చక్రవర్తి
రమ్మన్న చోటికి వచ్చి నమ్మినవాడు ॥కొండ॥

2చ: అచ్చపు వేడుకతోడ ననంతాళువారికి
ముచ్చిలి వెట్టికి మన్ను మోచినవాడు
మచ్చిన దొలక దిరుమలనంబి తోడుత
నిచ్చనిచ్చమాటలాడి నొచ్చినవాడు - ॥కొండ॥

3చ: కంచిలోననున్న దిరుక్కచ్చినంబి మీద, గరు
ణించు తనయెడకు రప్పించినవాడు
యెంచి నెక్కుడైన వెంకటేశుడు మనలకు
మంచివాడై కరుణ పాలించినవాడు ॥కొండ॥

12 రాగం: మోహన తాళం: ఆది

పల్లవి: భావయామి గోపాలబాలం మన
స్సేవితం తత్పదం చింతయేయం సదా ॥భావ॥

1చ: కటిఘటితమేఖలా ఖచితమణిఘంటికా
పటలనినదేవ విభ్రాజమానం
కుటిలపదఘటిత సంకుల శింజీతే నతం
చటులనటనా సముజ్జ్వలవిలాసం. ॥భావ॥

2చ: నిరతకరకలితనవనీతం బ్రహ్మాది
సురనికరభావనాశోభితదీపదం
తిరువేంకటాచల స్థిత మనుపమం హరిం
పరమపురుషం గోపాలబాలం. ॥భావ॥

13 రాగం: హిందోళం

పల్లవి: అదిగో అల్లదిగో హరివాసము
పదివేలశేషుల పడగలమయము ॥అదిగో॥

1చ: అదె వేంకటాచలమఖిలోన్నతము
అదిగో బ్రహ్మాదుల కపురూపము
అదివో నిత్యనివాస మఖిలమునులకు
నదె చూడుండదె మొక్కుం డానందమయము ॥అదిగో॥

2చ: చెంగట నల్లదివో శేషాచలము
నింగినున్న దేవతల నిజవాసము
ముంగిట నల్లదిగో మూలనున్నధనము
బంగారు శిఖరాల బహుబ్రహ్మమయము ॥అదిగో॥

3చ: కైవల్యపదము వేంకటనగ మదిగో
శ్రీ వేంకటపతికి సిరులైనది

భావింప సకల సంపదరూప మదివో
పావనములకెల్లఁ పావనమయము ॥అదిగో॥

14 రాగం: పంతువరాళి

పల్లవి: ఆఁకటివేళల నలపైన వేళలను
వేఁకున హరినామమే దిక్కు మఱి లేదు ॥ఆఁక॥

1చర: కొఱమాలివున్న వేళ కులముచెడిన వేళ
చెఱవడి వొనరులచేఁ జిక్కినవేళ
వొఱపైనహరినామ మొక్కటే గతిగాక
మఱచి తప్పినవైన మఱి లేదు తెరగు ॥ఆఁక॥

2చర: ఆపదవచ్చినవేళ యారడిఁబడినవేళ
పాపపువేళ భయపడినవేళ
వోపినంత హరినామ మొక్కటే గతిగాక
మాపుదాఁకాఁ బొరలిన మరిలేదు తెఱఁగు ॥ఆఁక॥

3చర: సంకెలఁబెట్టినవేళ చంపఁబిలిచినవేళ
అంకిలిగా నప్పులవా రాగినవేళ
వేంకటేశునామమే విడిపించ గతిగాక
మంకుబుద్ధిఁ బొరలిన మరి లేదు తెఱఁగు ॥ఆఁక॥

15 రాగం: సుద్ధదన్యాసి తాళం: ఆది

పల్లవి: భావములోనా – బాహ్యమునందును
గోవింద గోవిందయని – కొలువవో మనసా ॥భావ॥

1చర: హరి యవతారములే – యఖిల దేవతలు
హరిలోనివే బ్రహ్మాండంబులు
హరి నామములే – అన్ని మంత్రములు
హరి హరి హరి హరి యనవో మనసా ॥భావ॥

2చర: విష్ణుని మహిమలే – విహిత కర్మములు
విష్ణుని పొగడెడి – వేదంబులు
విష్ణుడొక్కడే – విశ్వాంతరాత్ముడు
విష్ణువు విష్ణువని – వెదకవో మనసా ॥భావ॥

3చర: అచ్యుతుఁడితడే – ఆదియునంత్యము
అచ్యుతుఁడే – యసురాంతకుఁడు
అచ్యుతుఁడు శ్రీ వేంకటాద్రి మీఁదనిదె
అచ్యుత యచ్యుత శరణనవో మనసా ॥భావ॥

16 రాగం: సామంత తాళం: కంఠచాపు

పల్లవి: ఇందరికి అభయంబు – లిచ్చుఁజేయి
కందువగు మంచి బంగారు చేయి ॥ఇంద॥

1చర: వెలలేని వేదములు – వెదకి తెచ్చిన చేయి
చిలుకుగుబ్బలికిందఁ – జేర్చు చేయి
కలికియగు భూకాంతఁ – (గౌ)లించిన చేయి
పలనైన కొనగోళ్ళ – వాడిచేయి ॥ఇంద॥

2చర: తనివోక బలిచేత – దానమడిగిన చేయి
ఒనరంగ తాదాన – మొసగు చేయి
మొనసి జలనిధి మమ్ము – మొనకు దెచ్చిన చేయి
యెనయ నాగేలు ధరి – యించు చేయి ॥ఇంద॥

3చర: పురసతుల మానములు – పొల్లసేసిన చేయి
తురగంబుబరపెడి – దొడ్డచేయి
తిరువెంకటాచలా ధీశుఁడై మోక్షంబు
తెరువు ప్రాణులకెల్లఁ – దెలిపెడి చేయి ॥ఇంద॥

17 రాగం: తోడి

పల్లవి: నవనారసింహా నమో నమో,
భవనాశితీర యహోబల నారసింహ

1చర: సతతప్రతాప రౌద్రజ్వాలానారసింహా
వితతవీరసింహ విదారణా
అతిశయకరుణ యోగానందనరసింహ
మతి శాంతపు కానుగుమాని నారసింహ ॥నవ॥

2చర: మరలి బీభత్సపు మట్టెమళ్ళనరసింహ
నరహరి భార్గోటి నారసింహ
పరిపూర్ణా శృంగార ప్రహ్లాదనరసింహ
సిరుల నద్భుతపు లక్ష్మీనారసింహ ॥నవ॥

3చర: వదనభయానకపు వరాహనరసింహ
చెదరనివైభవాల శ్రీనరసింహా
అదన శ్రీ వేంకటేశ అందు నిందు నిరవైతి
పదివేలు రూపముల బహునారసింహ ॥నవ॥

18 రాగం: భూపాళం తాళం: ఆది

పల్లవి: శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ
శ్రీమన్నారాయణ నీ శ్రీపాదమే శరణు ॥శ్రీమ॥

1చరః కమలాసతీముఖకమల కమలహిత
కమలాప్రియ కమలేక్షణా
కమలాసనహిత గరుడగమన శ్రీ-
కమలనాభ నీపదకమలమే శరణు ॥శ్రీమ॥

2చరః పరమ యోగిజన భాగధేయ శ్రీ -
పరమపూరుషా పరాత్పరా
పరమాత్మ పరమాణురూప శ్రీ -
తిరువేంకటగిరిదేవ శరణు ॥శ్రీమ॥

శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

1 రాగము: ధన్యాసి తాళము: ఆది

పల్లవి: తారకమంత్రము కోరిన దొరికెను
ధన్యుడనైతిని ఓరన్నా
మీఱిన కాలుని దూతలపాలిటి
మృత్యువె యని నమ్మర యన్నా ॥ ॥తారక॥

1చరః ఎన్ని జన్మముల నెంచి చూచినను
ఏకో నారాయణు డన్నా
అన్ని రూపులై యున్న పరమాత్ముని
నా మహాత్ము కథలను విన్న॥ ॥తారక॥

2చరః ఎన్ని జన్మముల జేసిన పాపము
లీ జన్మముతో విడునన్నా
అన్నిటికి కడసారి జన్మమిది
సత్యం బికబుట్టుట సున్న ॥ ॥తారక॥

3చరః ధర్మము తప్పక భద్రాద్రీశుని
తనమదిలో నమ్ముచునున్న
మర్మము దెలిసిన రామదాసుని
మందిరమున కేగుచునున్న॥ ॥తారక॥

2 రాగము: వరాళి తాళం: ఆది

పల్లవి: ఇదిగో భద్రాద్రీ - గౌతమి
అదిగో చూడండి ॥

1చరః ముదముతొ సీతాముదిత లక్ష్మణులు
కదసి కొలువగా రఘుపతి యుండెడి ॥ ॥ఇదిగో॥

2చరః చారు స్వర్ణ ప్రాకార గోపుర
ద్వారములను సుందరమై యుండెడి॥ ॥ఇదిగో॥

3చరః అనుపమానమై యతిసుందరమై
తనరు చక్రమున ధగధగ మెఱసెడి॥ ॥ఇదిగో॥

4చరః కలియుగమందున గల వైకుంఠము
నలరుచునున్నది నయముగ మ్రొక్కుడి ॥ ॥ఇదిగో॥

5చరః పొన్నల పొగడల పూఁబొదరిండ్లను
చెన్నుమీఱగను శృంగారంబగు॥ ॥ఇదిగో॥

6చరః శ్రీకరముగ నిల రామదాసుని
ప్రాకటముగ బ్రోచు ప్రభువునివాసము॥ ॥ఇదిగో॥

3 రాగము: నాదనామకిర్యు తాళము: ఏక

పల్లవి: కోదండరామ కోదండరామ
కోదండ మాం పాహి కోదండరామ॥ ॥కోదండ॥

1చరః నీదండ నాకు నీ వెందు బోకు
నాదేల నీకు వలదు పరాకు ॥కోదండ॥

2చరః జయ రఘువీర జగదేకశూర
భయనివారణ భక్తమందార ॥కోదండ॥

3చరః మణిమయభూష మంజులభాష
రణవిజయఘోష రమణీయ వేష॥ ॥కోదండ॥

4చరః తల్లివి నీవే తండ్రివి నీవే
దాతయు నీవే దైవము నీవే ॥ ॥కోదండ॥

5చరః సరసిజనేత్ర సౌందర్యగాత్ర
పరమపవిత్ర భవ్యచరిత్ర॥ ॥కోదండ॥

6చరః దశరథబాల దాసానుకూల
దశముఖకాల ధరణీశపాల॥ ॥కోదండ॥

7చర: మంజులభాష మణామయభూష
కుంజరపోష కువలయవేషు॥ ॥కోదండ॥

8చర: మురళీవిలోల మునిజనపాల
తులసీవనమాల తుంబురులోల॥ ॥కోదండ॥

9చర: రావణభంగ రమణీయాపాంగ
పావనలింగా పాదాబ్జభృంగ॥ ॥కోదండ॥

10చ: లాలితహాస లక్ష్మీవిలాస
పాలితదాస భద్రాద్రివాస॥ ॥కోదండ॥

11చ: శ్రీ విజయరామ శ్రీతులసీదామ
పావననామ భద్రాద్రిధామ॥ ॥కోదండ॥

4 రాగం: చకవ్రాకం తాళము: చాపు

పల్లవి: తక్కు వేమి మనకూ రాముం డొక్కడుండువఱకూ

1చర: ప్రక్కతోడుగా – భగవంతుడు మును
చక్రధారియై । సాకుచునుండగ॥ ॥తక్కు॥

2చర: ప్రుచ్చుసోమకుని – మును చంపిన యా
మత్స్యమూర్తి మన – పక్షమునుండగ॥ ॥తక్కు॥

3చర: భూమి స్వర్గమును – పొందుగఁ గొలిచిన
వామనుండు మన – వాఁడై యుండఁగ॥ ॥తక్కు॥

4చర: దశగ్రీవు మును – దండించిన యా
దశరథరాముని – దయ మనకుండగ॥ ॥తక్కు॥

5చర: దుష్టకంసుని ద్రుంచినట్టి శ్రీ
కృష్ణుడు మనపైఁ – గృపతో నుండగ ॥ ॥తక్కు॥

6చర: నారాయణదా – సుల గాచెడి శ్రీ
నారాయణుసెటి – నమ్మియుండగ॥ ॥తక్కు॥

5 రాగము: నాదనామక్రియ తాళము: ఆది

పల్లవి: ఏతీరుగ నను దయజూచెదవో – ఇనవంశోత్తమ రామా
నాతరమా భవసాగర మీదను – నళినదళేక్షణ రామా॥ ॥ఏతీరు॥

1చర: శ్రీరఘునందన సీతారమణా శ్రితజనపోషక రామా
కారుణ్యాలయ భక్తవరద నిను – గన్నది కానుపు రామా ॥ ॥ఏతీరు॥

2చర: క్రూరకర్మములు నేరకచేసితి – నేరములెంచకు రామా
దారిద్ర్యము పరిహారము సేవవె – దైవశిఖామణి రామా॥ ॥ఏతీరు॥

3చర: వాసవకమలభవామరవందిత – వారిధిబంధన రామా
భాసురవర సద్గుణములు గల్గిన – భద్రగిరీశ్వర రామా॥ ॥ఏతీరు॥

4చర: వాసవనుత రామదాసపోషక – వందనమయోధ్యరామా
దాసార్చిత మాకభయమొసంగవె – దాశరథీ రఘు రామా॥ ॥ఏతీరు॥

6 రాగము: యమునాకళ్యాణి తాళం: ఆది

పల్లవి: గరుడగమన రారా నను నీ
కరుణ నేలుకోరా
పరమపురుష యే వెఱుపులేల నీ
మఱుఁగుఁ జొచ్చితిని అఱమఱిసేయకు॥ ॥గరుడ॥

1చర: పిలువగానె రమ్మీ యభయము
తలపఁగానె యిమ్మీ
కలిమి బలిమి నా కిలలో నీవని
పలవరించితిని నలువను గన్నయ॥ ॥గరుడ॥

2చర: పాలకడలిశయనా దశరథ
బాల జలజనయనా
పాల ముంచినను నీటముంచిన నీ
పాలబడితి నిఁక జాలముసేయక॥ ॥గరుడ॥

3చర: ఏల రావు స్వామీ నను నిపు
డేలుకోవదేమీ
యేలువాడ వని చాల నమ్మితి నిం
కేల రావు కరుణాలవాల హరి॥ ॥గరుడ॥

4చర: ఇంత పంతమేలా భద్రగి
రీశ వర కృపాల
చింతలచి శ్రీ రామదాసుని
అంతరంగపతివై రక్షింపుము॥ ॥గరుడ॥

7 రాగము: నాదనామకిర్రు తాళము: ఆది

పల్లవి: ఏమిరా రామా – నావల్ల నేరమేమిరా రామా
ఏమిరామ యీలాగుకష్టము – నీ మహిమో నా ప్రారబ్ధమో॥

1చర: మందరధర నీ – సుందరపదముల
నింది రేశ కను – గొందుఁ జూపవే ॥ ॥ఏమిరా॥

2చర: దిన మొకయేడుగ – ఘనముగఁ గడిపెడి
తనయునిమీఁదను – దయలే దయయో॥ ॥ఏమిరా॥

3చర: రామరామ భ - ద్రాచల సీతా
రామదాసుడను - బ్రేమతో నేలవే॥ ॥ఏమిరా॥

8 రాగము: నాటకరంజని తాళము: ఆది

పల్లవి: ఏడ నున్నాఁడో భద్రాద్రివాసు డేడ నున్నాఁడో
నాపాలి రాముఁడేడ నున్నాఁడో

1చర: ఏడ నున్నాడో జాడ దెలియరాదు
నాడు గజేంద్రునికీడు బాపిన స్వామి॥ ॥ఏడ॥

2చర: పాంచాలిసభలోన భంగమొందిననాడు
వంచన లేకయే వలువ లిచ్చిన తండ్రి॥ ॥ఏడ॥

3చర: అక్షయముగ శ్రీ భద్రాచలమందున
సాక్షాత్కరించిన జగదేకవీరుడు॥ ॥ఏడ॥

9 రాగము: ఆనంధభైరవి తాళం: ఆట

పల్లవి: ఎటు బోతివో రామ! యెటుబోతివో

1చర: ఎటుబోతివో నిన్ను నేవేఁడుకొనుచుంటే
కటకటా నేఁడు నా కనుల జూతామంటే॥ ॥ఎటు॥

2చర: అపరాధి నని చాల యర్థించి మొఱలిడఁగ
నెపముగ వెనుకటి నేరముల నెంచక॥ ॥ఎటు॥

3చర: నీవు భద్రాచలనిలయుఁడ వయ్యు రామ
ప్రోవవయ్య రామ దాసు నేలెడిస్వామి॥ ॥ఎటు॥

10 రాగము: గౌళపంతువరాళి తాళం: ఆది

పల్లవి: శ్రీ రామ నీనామ మేమి రుచిరా
ఓరామ నీనామ మెంతరుచిరా ॥శ్రీరామ॥

1చర: కరిరాజ ప్రహ్లాద తరణిజ విభీషణుల
గాచిన నీ నామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

2చర: కదళీఖర్జూరాది ఫలములకన్నను
పతితపావననామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

3చర: దధిఘృతమధురస ఫలములకన్నను
పతితపావన నామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

4చర: నవరసపరమాన్న నవనీతములకంటె
అధికమౌ నీనామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

5చర: సారము లేని సంసారమునకు సం
తారకమగు నామమేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

6చర: తుంబురునారదుల్ డంబుమీఱంగ గా
నంబుచేసెడి నామమేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

7చర: అరయ భద్రాచల శ్రీ రామదాసుని
నేలిన నీనామ మేమి రుచిరా॥ ॥శ్రీరామ॥

11 రాగము: సావేరి తాళము: ఆది

పల్లవి: దినమే సుదినము - సీతారామ
స్మరణమే పావనము ॥దినమే॥

1చర: ప్రీతినైనఁ బ్రాణ - భీతినైనఁగలిమి
చేతనైన మి - మ్మేరీతి దలచిన॥ ॥దినమే॥

2చర: అర్థాపేక్షను దినము వ్యర్థము గాకుండ
సార్థకముగ మిమ్ము - ప్రార్థనచేసిన॥ ॥దినమే॥

3చర: మృదంగతాళము తం - బుర శ్రుతి గూర్చి
మృదురాగముల గీత - ములు పాడిన విన్న॥ ॥దినమే॥

4చర: వాసిగ శ్రీహరి - దాసులఁ గూడుక
వేయుచు గంతులు వాసుదేవుని బాడు॥ ॥దినమే॥

12 రాగము: కాంభోజి తాళము: త్రిపుట

పల్లవి: పాహి మాం శ్రీరామ యంటే పలుకవైతివీ - నీ
స్నేహ మెట్టిదని చెప్ప - నోహోహోహో - హోహోహోహో

1చర: ఇబ్బంది నొంది యాకరి - బొబ్బ పెట్టినంతలోనె
గొబ్బునఁ గాచితివని - జబ్బుసేయక
నిబ్బరముగా నే నెంతో - కబ్బమిచ్చి వేడుకొన్న
తబ్బిబ్బు చేసెదవు రామ - అబ్బబ్బబ్బబ్బబ్బబ్బ॥ ॥పాహి॥

2చర: సన్నుతించువారినెల్ల - మున్ను దయతోఁ బ్రోచితివని
పన్నగశాయి నే విని విన్నవించితిని
విన్నపము వినకయెంతో - కన్నడసేసెదవు రామ
యెన్నఁటికి నమ్మరాదు - అన్నన్నన్నన్నన్నన్న॥ ॥పాహి॥

3చర: చయ్యన భద్రాద్రినిలయ - స్వామివని నమ్మినేను
వెయ్యాఱు విధముల నుతి - చెయ్యసాగితిని
ఇయ్యెడను రామదాసుని - కుయ్యాలించి బ్రోవకున్న - నీ
యొయ్యార మేమనవచ్చు - నయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్య॥ ॥పాహి॥

13 **రాగము: కాఫీ** **తాళము: ఆది**

పల్లవి: చరణములే నమ్మితి నీదివ్య - చరణములే నమ్మితి
వారిధిగట్టిన వరభద్రాచల - వరదా వరదా వరదా నీదివ్య॥

1చర: ఆదిశేష నన్నుఅమర సేయకు
మయ్యా అయ్యా అయ్యా నీ దివ్య ॥చరణ॥

2చర: వనమున ఆతిని వనితగఁ జేసిన
చరణము శరణము శరణము నీ దివ్య॥ ॥చరణ॥

3చర: బాగుగ నన్నేలు - భద్రాచలరామ
దాసుఁడ దాసుఁడ దాసుఁడ నీ దివ్య॥ ॥చరణ॥

14 **రాగము: సావేరి** **తాళము: చాపు**

పల్లవి: సీతారామస్వామి - నేఁ జేసిననేరము లేమీ?
ఖ్యాతిగ నీ పద - కంజయుగమునే
ప్రీతిగఁదలఁపక భేద మెంచితిన?

1చర: రంగుగ నా పదివేళ్ళకు రత్నపు
టుంగరములు నిన్నడిగితినా?
సంగతి బంగరు శాలువ పాగా
లంగీల్ నడికట్లడిగితినా?
చెంగటిభూసురపుంగవు లెన్నఁగ
చెవులకు చౌకట్లడిగితినా?
ముంగరగొలుసులు ముత్యపుసరములు
అంగనలకు నిన్నడిగితినా?॥ ॥సీతా॥

2చర: ప్రేమతో నవరత్నంబులు దాఁపిన
హేమకిరీటంబడిగితినా?
కోమలమగు నీ మెడలో పుష్పపు
దామము లిమ్మని యడిగితినా?
మోమోటం బిడకుండఁగ నీదగు
మురుగులు గొలుసుల నడిగితినా?
కమలేక్షణ మిము సేవించుటకై
ఘనముగ రమ్మని పిలిచితిఁగాని॥ ॥సీతా॥

3చర: తరచుగ నీ పదముల నమరిన సరి
గజ్జెల నిను నే నడిగిటినా?
కరుణారస ముప్పొంగగ గజతుర
గము లిమ్మని నే నడిగితినా?

పరమాత్మక నీ బంగరు సేలువ
పైఁ గప్పఁగ నే నడిగితినా?
స్మరసుందర సురవర సంరక్షణ
ధన మిమ్మని నిన్నడిగితినా?॥ ॥సీతా॥

4చర: ప్రశస్తభద్రాదీశుఁడ వని నిను
ప్రభుత్వ మిమ్మని యడిగితినా?
దశరథసుత నీ చేత ధరించిన
దానకంకణం బడిగితినా?
విశదముగా నీ మేలిమి మొలనూల్
వేడుకతో నిన్నడిగితినా?
ఏమను భూమిని కుంచెడు నేలకు
నెక్కువగా నిన్నడిగితినా?॥ ॥సీతా॥

15 **రాగము: ఆనందభైరవి** **తాళము: రూపక**

పల్లవి: పలుకే బంగార మాయెనా - కోదండపాణి
పలుకే బంగార మాయెనా?

1చర: పలుకే బంగారమాయె - పిలిచిన పలుకవేమి
కలలో నీ నామస్మరణ - మఱువఁ చక్కని తండ్రి॥ ॥పలుకే॥

2చర: ఇరువుగ నిసుకలోన - బొరలిన యుడుతభక్తికిఁ
గరుణించి ప్రోచితివని - నెఱ నమ్మితినిన్నే తండ్రి॥ ॥పలుకే॥

3చర: ఆతి నాతిగఁజేసి - భూతలమునఁబ్ర
ఖ్యాతి చెందితివని - ప్రీతితో నమ్మితి తండ్రీ॥ ॥పలుకే॥

4చర: ఎంతవేఁడిన నీకు - సుంతైన దయరాదు
పంతముసేయనే - నెంతటివాడనయ్యా॥ ॥పలుకే॥

5చర: శరణాదతత్రాణ - బిరుదాంకుడవు గావా
కరుణించు భద్రాచల - వరరామదాసపోష॥ ॥పలుకే॥

16 **రాగము: కాంభోజి** **తాళము: జంపె**

పల్లవి: ఇక్ష్వాకుకులతిలక యికనైనబలుకవె రామచంద్రా - నన్ను
రక్షింప కున్నావు రక్షకులెవరయ్య రామచంద్రా ॥ ॥ఇక్ష్వా॥

1చర: చుట్టు ప్రాకారములు సొంపుతో గట్టిస్తి - రామచంద్రా - ఆ
ప్రాకారానికిఁ బట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

2చర: గోపురమంటపాల్కుదురుగ గట్టిస్తి - రామచంద్రా - నన్నుఁ
గ్రొత్తగఁజూడక యిత్తటిఁబ్రోవుము - రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

3చర: భరతునకుఁజేయిస్తి పచ్చలపతకము – రామచంద్రా – ఆ
పతకానికిఁబట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

4చర: శత్రుఘ్నునకు నేను జేయిస్తి మొలత్రాడు – రామచంద్రా – ఆ
మొలత్రాటికిఁబట్టె మొహరీలు పదివేలు రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

5చర: లక్ష్మణునకు జేయిస్తి ముత్యాలపతకము రామచంద్రా – ఆ
పతకానికిఁబట్టె పదివేలవరహాలు రామచంద్రా ॥ ॥ఇక్ష్వా॥

6చర: సీతమ్మకుఁజేయిస్తి చింతాకుపతకము రామచంద్రా – ఆ
పతకానికిఁబట్టె పదివేల వరహాలు రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

7చర: కలికితురాయి నీకు పొలుపుగ జేయిస్తి రామచంద్రా – నీవు
కులుకుచు దిరిగేవు – ఎవరబ్బ సొమ్మని రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

8చర: మీ తండ్రి దశరథ మహారాజు పెట్టెనా రామచంద్రా – లేక
మీమామ జనకమహారాజు పంపెనా రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

9చర: అబ్బ తిట్టితినని యాయాసపడవద్దు రామచంద్రా – ఈ
దెబ్బలకోర్వక అబ్బ తిట్టితి నయ్య రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

10చ: భక్తులందఱిని బరిపాలించెడి రామచంద్రా – నీవు
క్షేమముగ శ్రీ రామదాసుని నేలుము – రామచంద్రా॥ ॥ఇక్ష్వా॥

17 రాగము: ఆసావేరి తాళము: చాపు

పల్లవి: రామచంద్రులు నాపై – చలముచేసినారు
సీతమ్మ చెప్పవమ్మా!

1చర: కటకటా! విన దేమి సేయుదు
కఠినచిత్తునిమనసు కరఁగదు
కర్మములు నెటులుండునోకద!
ధర్మమే నీకుండు నమ్మా॥ ॥రామ॥

2చర: దినదినము మీ చుట్టు దీనతతో దిరుగ
దిక్కెవ్వరింక మాకోయమ్మా
దీనపోషకు డనుచు వేఁడితి
దిక్కులన్నియుఁ బ్రకట మాయెను
ఒక్క మాటైనను వినఁడు
ఎక్కువేమని తలతునమ్మ॥ ॥రామ॥

3చర: దశరథాత్మజుఁ డెంతో – దయశాలి యనుకొంటి
ధర్మహీనుడటే యమ్మా –

దాసజనులకు దాత యితడంట – వాసిగ భద్రగిరీశు
రామదాసుని నేలినాఁడట – రవికులాంబుధి సోముడితడట॥ ॥రామ॥

18 రాగము: కళ్యాణి తాళము: ఆది

పల్లవి: నను బ్రోవుమని చెప్పవే – సీతమ్మ తల్లీ!
ననుబ్రోవుమని చెప్పవే

1చర: నను బ్రోవుమని చెప్పు నారీశిరోమణి –
జనకునికూఁతురా! జననీ జానకమ్మ ॥ ॥నను॥

2చర: ప్రక్కనుజేర్చుక – చెక్కిలి నొక్కుచుఁ
జక్కగ మరుకేళి సొక్కియుండెడి వేళ॥ ॥నను॥

3చర: అద్రిజావినుతుఁడు – భద్రగిరీశుఁడు
నిద్రమేల్కొనువేళ – నెలఁతరో బోధించి॥ ॥నను॥

19 రాగము: నాదనామకిర్రియ తాళము: ఏక

తా. ఏ దేశమున నుండువారూ – మీరు
ఎందుండి యిట వచ్చినారూ?

రా. తొలుత గోదావరియందు – మా
స్థలము భద్రాచలమందూ

తా. ఎవరి జవానులు మీరూ – మి
మ్మెవరు పంపఁగ వచ్చినారు?

రా. దాస జవానులు మేమూ – రామ
దాసు పంపఁగ వచ్చినాము

తా. ఏమి కులమువారు మీరు – మీ
రిద్దరు నే వరుస వారూ?

రా. ఇనవంశమునఁ బుట్టినామూ – మే
మిద్దఱ మన్నదమ్ములము

తా. ఏమి నామము గలవారూ – మీ
రేమి నీమము గలవారూ?

రా. రామోజి లక్ష్మోజి నామం – మేము
రామానుజమతమువారం

తా. ఎందుకు పంపించినారు – మీ
రేమి పనిగ వచ్చినారు?

రా. సర్కారుబాకీ పయికం – మా
చేతఁబంపఁగ వచ్చినాము

తా. అర్థమంతయుఁదెచ్చినారా - లేక
వ్యర్థముగనే వచ్చినారా?
రా. వ్యర్థులము మేము కాము - మీ
యర్థ మంతయుఁ దెచ్చినాము
తా. బైరోజీ బైరోజీ మీరు - మీ
బాటలు చూడఁగ వేరు
రా. బైరోవారముగాము మేము - మీ
భేటికి నిట వచ్చినాము
తా. ధనము మాచేతికియ్యండీ - యా
వెనుక ఖైదులోకి పొండీ
రా. ఖైదులోకి మేము పోమూ - మీ
ఖజాన పయిక మిచ్చేము
తా. చెల్లింతురా ద్రవ్యమంతా - ర
శీదుల నడుగుట వింతా!
ఉంగరంబు విడెమందూ - ను
ప్పొంగుచు దొర దట్టియందు
మొహరు జేసినంతలోన - జగ
న్మోహనాంగులు సంతోషమున.

20 రాగము: కంభోజి తాళము: ఆట

పల్లవి: ఏమయ్య రామ బ్ర - హ్మేంద్రాదులకునైన
నీమాయ దెలియ వశమా?

1చరః కామారివినుతగుణ - ధామ కువలయదళ
శ్యామా నను గన్నతండ్రీ రామా॥ ॥ఏమయ్య॥

2చరః సుతుడనుచు దశరథుడు -హితుడనుచు సగ్రీవు
డతి బలుండనుచు గవులు
క్షితినాథుడనుచు భూ - పతులు కొలిచిరిగాని
పతితపావనుడనుచు - మతిదెలియ లేరయిరి ॥ఏమయ్య॥

3చరః చెలికాడనుచు బాండ - వులు విరోధివటంచు
నల జరాసంధాదులు
కలవాడనని కుచేలుడు నెఱిగిరి గాని
జలజాక్షుడని నిన్ను - సేవింపలే రయిరి॥ ॥ఏమయ్య॥

4చరః నరుడవని నరులు తమ - దొరవనుచు యాదవులు
వరుడనుచు గోపసతులు

కరివరద భద్రాది - పురనిలయ రామదాస
పరమాత్ముడని నిన్ను- భావింపలేరైరి॥ ॥ఏమయ్య॥

21 రాగము: మధ్యమావతి తాళము: ఆది

పల్లవి: పాహి రామప్రభో - పాహి రామప్రభో
పాహి భద్రాద్రివైదేహి రామప్రభో॥ ॥పాహి॥

1చరః శ్రీ మన్మహాగుణస్తోమాభిరామ మీ
నామకీర్తనలు వర్ణింతు రామప్రభో!
సుందరాకార మన్మందిరోద్ధార సీ
తేందిరా సంయుతానంద రామప్రభో! ॥పాహి॥

2చరః ఇందిరాహృదయారవిందాధిరూఢా
ఇందిరాకార సానంద రామప్రభో!
ఎందునేఁ జూడ మీ సుందరానందముల్
కందునో కన్ను లింపొంద రామప్రభో! ॥పాహి॥

3చరః బృందారకాధిప - బృందార్చితపదార
విందసందర్శితానంద రామప్రభో
తలివినీవే మా తండ్రివినీవే మా
దాతవునీవే మా భ్రాత రామప్రభో! ॥పాహి॥

4చరః పన్నగాధిపశయన భావనాతీత సం
పన్న నామనవి వినవన్న రామప్రభో!
ఏటివాక్యంబు మీ సాటిదైవంబు ము
మ్మాటికి భువి లేదు మేటి రామప్రభో! ॥పాహి॥

5చరః నీదు బాణంబులను నాదుశత్రుల బిట్టు
బాధింపకున్నా వదేమి రామా...!
ఆదిమధ్యాంతబహిరంతరాత్ముడ వనుచు
వాదింతు నే జగన్నాథ రామా..! ॥పాహి॥

6చరః శరణాగతత్రాణ బిరుదాంకితంబైన
వరము నా కొసఁగు మేమటక రామప్రభో!
శ్రీరామ నీనామ చింతనామృతపాన
సారమే నాదుమది గోరు రామప్రభో! ॥పాహి॥

7చరః పాహి శ్రీరామ నీపాదపద్మాశ్రయుఁడ
పాలింపుమీ భద్రశైల రామప్రభో!
సాహి రామప్రభో పాహి రామప్రభో!
పాహిభద్రాద్రి వైదేహి రామప్రభో! ॥పాహి॥

22 **రాగము: నాదనామకిర్యు** **తాళము: ఆది**

పల్లవి: రామజోగిమందు కొనరే! పామరులారా
రామజోగిమందు కొనరే!

1చర: రామజోగిమందు మీరు - ప్రేమతో భుజియించినపుడే
కామక్రోధములనెల్ల కడకు పాఱద్రోలు మందు॥ ॥రామ॥

2చర: మదమత్సరలోభములను - మాటలో నిలిపేటి మందు
గుదిగొన్నకర్మములను - గూడక యెడద్రోలు మందు॥ ॥రామ॥

3చర: కాటుకకొండలవంటి - కర్మము లెడఁబాపు మందు
సాటిలేదు జగమునందు - స్వామి రామజోగిమందు॥ ॥రామ॥

4చర: కోటిధనము లిత్తునని - కొన్నను దొరకని మందు
సాటిలేదు భాగవతులు - స్మరణచేసి తలఁచుమందు॥ ॥రామ॥

5చర: ముదముతో భద్రాద్రియందు - ముక్తిపొందించే మందు
సదయుఁడైన రామదాసు - సద్భక్తితోఁగొలిచే మందు॥ ॥రామ॥

23 **రాగము: వరాళి** **తాళము: ఆట**

పల్లవి: అంతా రామమయం - బీ జగ
మంతా రామమయం

1చర: అంతరంగమున - నాత్మారాముఁడ
నంతరూపముల - వింతలు సలుపఁగ
సోమసూర్యులును - సురలు తారలును
ఆ అంబుధులు - నవనీజంబులు॥ ॥అంతా॥

2చర: అండాండంబులు - పిండాండంబులు
బ్రహ్మాండంబులు - బ్రహ్మలు మొదలుగ
నదులువనంబులు - నానామృగములు
విదికర్మములు - వేదశాస్త్రములు॥ ॥అంతా॥

3చర: అష్టదిక్కులను - నాదిశేషుఁడును
అష్టవసువులను - నరిషడ్వర్గము
ధీరుఁడు భద్రాచలరామదాసుని
కోరిక లోసఁగడి - తారకనామము॥ ॥అంతా॥

24 **మంగళహారతులు** **(౧మంగళహారతి)**

పల్లవి: రామచంద్రాయ జనక - రాజజామనోహరాయ
మామకాభీష్టదాయ - మహితమంగళం॥ ॥రామ॥

1చర: కౌసలేయాయ మందహాసదాసపోషణాయ
వాసవాదివినుతస - వరద మంగళం॥ ॥రామ॥

2చర: చారుకుంకుమోపేత - చందనానుచర్చితాయ
హారకటకశోభితాయ - భూరిమంగళం॥ ॥రామ॥

3చర: లలితరత్నకుండలాయ - తులసీవనమాలికాయ
జలజసదృశ దేహాయ - చారుమంగళం॥ ॥రామ॥

4చర: దేవకీపుత్రాయ - దేవదేవోత్తమాయ
చావజాతగురువరాయ - భవ్యమంగళం॥ ॥రామ॥

5చర: పుండరీకాక్షాయ - పూర్ణచంద్రాననాయ
అండజాతవాహనాయ - అతులమంగళం॥ ॥రామ॥

6చర: విమలరూపాయ వివిధ - వేదాంతవేద్యాయ
సుజనచిత్తకామితాయ - సుభగమంగళం॥ ॥రామ॥

7చర: రామదాసమృదులహృదయ - తామరసనివాసాయ
స్వామి భద్రగిరివరాయ - సర్వమంగళం॥ ॥రామ॥

25 **(2మంగళహారతి)**

పల్లవి: జయమంగళం నిత్య శుభమంగళం

1చర: ధీరునకు వనధిగం - భీరునకు దుష్టసం
హారునకు ఘనమణీ - హారునకునూ
హారడిండీరనీహారహీరపటీర
తారాళి కీర్తి వి - స్తారునకునూ॥ ॥జయమంగళం॥

2చర: మంగళము రామునకు - మహితగుణధామునకు
మంగళము క్షీరాబ్ధి - మందిరునకూ
మంగళము మునిబృంద - మానస నివాసునకును
మంగళము సర్వగుణ - మందిరునకూ॥ ॥జయమంగళం॥

3చర: ఆద్యునకు బ్రహ్మాది - వేద్యునకు దుర్మనో
భేద్యునకు భవరుజా - వైద్యునకునూ
సద్యఃఫలప్రదున - కాద్యంతరహితునకు
విద్యావివేకజన - హృద్యునకునూ॥ ॥జయమంగళం॥

4చర: జైత్రునకు సౌమిత్రి - మిత్రునకు భక్తివన
చైత్రులకు నవపద్మ నేత్రునకునూ
మిత్రవంశాబ్జ - సన్మిత్రునకుసుర వినుత
పాత్రునకు జగదవన - సూత్రునకునూ॥ ॥జయమంగళం॥

॥ఓం శ్రీ పరమాత్మనే నమః॥

శ్రీ త్యాగరాజస్వామి కీర్తనలు

ఘనరాగ పంచరత్నములు

1 **రాగము : నాట** **తాళము : ఆది**

పల్లవి : జగదానందకారక జయ జానకీ ప్రాణనాయక ॥జగ॥

అనుపల్లవి : గగనాధిపసత్కులజ రాజరాజేశ్వర
సుగుణాకర సురసేవ్య భవ్యదాయక సదా సకల ॥జగ॥

1చరణము : అమర తారక నిచయ కుముదహిత పరిపూర్ణానఘ
సురసురభూజ దధిపయోధి వాసహరణ
సుందరతరవదన సుధామయవచోబృంద గోవింద
సానంద మావరాజరాప్త శుభకరానేక ॥జగ॥

2చరణము : నిగమనీరజామృతజ పోషకానిమిషవైరి
వారిదసమీరణ ఖగతురంగ సత్కవిహృదాలయ
అగణిత వానరాధిప నతాంఘ్రియుగ ॥జగ॥

3చరణము : ఇంద్రనీలమణి సన్నిభావఘన
చంద్రసూర్యనయనాప్రమేయ వా
గీంద్రజనక సకలేశ శుభ్ర నా
గేంద్రశయన శమనవైరి సన్నుత ॥జగ॥

4చరణము : పాద విజిత మౌనిశాప నవ పరి
పాల వరమంత్రగ్రహణలోల
పరమశాంతచిత్త జనకజాధిప
సరోజభవ వరదాఖిల ॥జగ॥

5చరణము : సృష్టిస్థిత్యంత కారక అమిత
కామిత ఫలద అసమానగాత్ర
శచీపతిసుతాబ్ధిమదహర
అనురాగ రాగరంజిత కథాసారహిత ॥జగ॥

6చరణము : సజ్జన మానసాబ్ధిసుధాకర
కుసుమ విమాన సురసారిపు కరాబ్జ
లాలిత చరణ అవగుణసుర
గణమదహరణ సనాతనాజనుత ॥జగ॥

7చరణము : ఓంకార పంజరకీర పురహర
సరోజ భవ కేశవాది రూప

వాసవ రిపు జనకాంతక కలాధర
కలాధరాప్త ఘృణాకర
శరణాగత జనపాలన సుమనోరమణ
నిర్వికార నిగమ సారతర ॥జగ॥

8చరణము : కరధృత శరజాలాసుర మదాపహరణావనీసుర సురావన కవీన బిలజ మౌనికృత
చరిత్ర సన్నుత శ్రీ త్యాగరాజ సన్నుత ॥జగ॥

9చరణము : పురాణపురుష స్వవరాత్మజాశ్రిత
పరాధీన ఖరవిరాధరావణ
విరావణ అనఘ పరాశర మనో
హరావికృత త్యాగరాజసన్నుత ॥జగ॥

10చర : అగణితగుణ కనక చేల సాలవిదళన
అరుణాభ సమానచరణ
అపారమహిమాద్భుత సుకవిజన
హృత్సదన సురమునిగణ విహిత
కలశనీరనిధిజారమణ పాపగజనృసింహ
వరత్యాగ రాజాదినుత ॥జగ॥

2 **రాగము : గౌళ** **తాళము : ఆది**

పల్లవి : దుడుకుగల నన్నేదొరకొడుకు బ్రోచురా ఎంతో ॥దుడుకు॥

అనుపల్లవి : కడుదుర్విషయాకృష్టుడై గడియగడియకు నిండారు ॥దుడుకు॥
శ్రీవనితా హృత్కుముదాబ్జ, అవాఙ్మానసగోచర ॥దుడుకు॥
సకల భూతములయందు నీవైయుండగా మది లేక బోయిన ॥దుడుకు॥
చిఱుతప్రాయములనాడే, భజనామృత రసవిహీన కుతర్కుడైన ॥దుడుకు॥
పరధనముల కొఱకు నొరుల మది
కరగబలికి కడుపునింప తిరిగినట్టి ॥దుడుకు॥
తన మదిని భువిని సౌఖ్యపు జీ-
వనమె యనుచు సదా దినముల గడిపే ॥దుడుకు॥

1చరణము : తెలియని నటవిట క్షుద్రులు వనితలు
స్వవశమవుట కుపదేశించి,
సంతసిల్లి స్వరలయంబు లెఱుంగకను
శిలాత్ములై సుభక్తులకు సమానమును ॥దుడుకు॥

2చరణము : దృష్టికి సారంబగు లలనా సదనార్భక
సేవామిత ధనాదులను,

దేవాదిదేవ నెరనమ్మితి గాకను
నీ పదాబ్జ భజనంబు మఱచిన ॥దుడుకు॥

3చరణము : చక్కని ముఖకమలంబును సదా
నా మదిలో స్మరణ లేకనే
దుర్మదాంధ జనులకోరి పరి–
తాపములచేదగిలి నొగిలి
దుర్విషయ దురాసలను రోయలేక,
సతత మపరాధినయి, చపలచిత్తుడనైన ॥దుడుకు॥

4చరణము : మానవతను దుర్లభమనుచు నెంచి,
పరమానంద మొందలేక,
మదమత్సర కామలోభమోహాలకు
దాసుడనయి మోసబోతిగాక,
మొదటి కులజుడగుచు భువిని
శూద్రుల పనులు సల్పుచునుంటినిగాక,
నరాధములను రోయ సారహీన–
మతములను సాధింప తారుమారు ॥దుడుకు॥

5చరణము : సతులకు కొన్నాళ్ళాస్తికై సుతులకు కొన్నాళ్ళు
ధనతతులకై తిరిగితినయ్య
త్యాగరాజాప్త ఇటువంటి ॥దుడుకు॥

3 **రాగము : ఆరభి** **తాళము : ఆది**

పల్లవి : సాధించెనే ఓ మనసా ॥సాధించె॥
బోధించిన సన్మార్గ వచనముల

అనుపల్లవి : బొంకు జేసి తాబట్టిన పట్టు ॥సాధించె॥

1చరణము : సమయానికి తగు మాటలాడెనే ॥సమ॥
దేవకీ వసుదేవుల నేగించినటు ॥సమ॥

2చరణము : రంగేశుడు సద్గంగా జనకుడు,
సంగీత సంప్రదాయకుడు ॥సమ॥

3చరణము : గోపీజన మనోరథ మొసంగ లేకనే,
గేలియు జేసేవాడు ॥సమ॥

4చరణము : వనితల సదా సొక్కజేయుచును
మ్రొక్కజేసే పరమాత్ముడదియుగాక,

యశోదతనయుడంచు ముదంబునను
ముద్దుబెట్ట నవ్వుచుండు హరి ॥సమ॥

5చరణము : పరమ భక్తవత్సలుడు,
సగుణపారావారుండా జన్మము
నఘుడీ కలిబాధల దీర్చువాడనుచు
నే హృదంబుజమున జూచుచుండగ ॥సమ॥

6చరణము : హరే! రామచంద్ర రఘుకులేశ మృదు సుభాష
శేషశయన పరనారీ సోదరాజ విరాజ తురగ రాజ
రాజనుత నిరామయాప ఘన సరసీరుహదళాక్ష
యనుచు వేడుకొన్నను తాబ్రోవకను ॥సమ॥

7చరణము : శ్రీ వేంకటేశ సుప్రకాశ సర్వోన్నత సజ్జన మానస
నికేతన కనకాంబరధర లసన్మకుట కుండల విరాజిత
హరేయనుచునే పొగడగా త్యాగరాజగేయుడు
మానవేంద్రుడయిన రామచంద్రుడు ॥సమ॥

8చరణము : సద్భక్తులనడతల్లిట్లనెనే
అమరికనా నాపూజ కొనెనే, అలుగ వద్దననే
విముఖులతో జేరబోకుమనెనే, వెతగల్గిన తాళుకొమ్మనెనే
దమశమాది సుఖదాయకుడగు
శ్రీ త్యాగరాజ సుతుడు చెంతరాకనే ॥సమ॥

4 **రాగము: రాళి** **తాళము: ఆది**

పల్లవి : కన కన రుచిరా కనక వసన నిన్ను

అనుపల్లవి : దినమును మనసున చనువున నిన్ను ॥కన॥

1చరణము : పాలుగారు మోమున శ్రీయ –
పార మహి దనరు నిన్ను ॥కన॥

2చరణము : కలకలమను ముఖకళగలిగిన సీత
కులుకుచు నోరకన్నులను జూచే నిన్ను ॥కన॥

3చరణము : బాలార్కాభసుచేల మణిమయ
మాలాలంకృత కంధర సరసిజాక్ష వరక
పోల సురుచిర కిరీటధర సతతంబు మనసారగ ॥కన॥

4చరణము : సానత్రీమాతయౌ సురుచిచే
కర్ణశూల మైనమాట వీనుల

చురుక్కునతాళగ శ్రీహరిని
ధ్యానించి సుఖింపగ లేదా యటు ॥కన॥

5చరణము : మృగమదలలామ శుభనిటల
వరజటాయా మోక్షఫలద
పవమానసుతుడు నీదు మహిమదెల్ప సీత
తెలిసి వలచి సొక్క లేదారీతి నిన్ను ॥కన॥

6చరణము : సుఖాస్పద విముఖాంబుధర పవన విదేహమానస
విహారాప్త సురభూజ మానితగుణాంక చిదానంద
ఖగతురంగ ధృతరథాంగ పరమదయాకర
కరుణారస వరుణాలయ భయాపదహరా శ్రీరఘుపతే ॥కన॥

7చరణము : కామించి ప్రేమమీఱ కరములు నీదు పాదకమలముల
బట్టుకొనువాడు సాక్షి రామనామ రసికుడు కైలాస
సదనుడు సాక్షి మఱియు నారద పరాశర శునశౌనక
పురందర నగజాధరజ ముఖ్యులు సాక్షి గాద
సుందరేశ సుఖకలశాంబుధి వాసాశ్రితులకే ॥కన॥

8చరణము : సతతము ప్రేమ పూరితుడగు త్యాగరాజ
నుత ముఖజిత కుముదహిత వరద నిన్ను ॥కన॥

5 రాగము: శ్రీరాగము తాళము: ఆది

పల్లవి : ఎందరో మహానుభావు లందరికి వందనము

అనుపల్లవి : చందురు వర్ణుని యందచందమును హృదయార
విందమునజూచి బ్రహ్మానంద మనుభవించువా ॥రెందరో॥

1చరణము : సామగానలోల మనసిజలావణ్య ధన్యమూర్ధన్య ॥రెందరో॥

2చరణము : మానసవనచర వరసంచారము నిలిపి మూర్తి బాగుగ పొగడనేనా ॥రెం॥

3చరణము : సరగున పాదములకు స్వాంతమును
సరోజమును సమర్పణము సేయావా ॥రెందరో॥

4చరణము : పతితపావనుడనే పరాత్పరుని గురించి
పరమార్థమగు నిజమార్గముతోను బాడుచును,
సల్లాపముతో స్వరలయాది రాగములను తెలియవా ॥రెందరో॥

5చరణము : హరిగుణమణులను సరములు గళమున
శోభిల్లు భక్తకోటు లిలలో తెలివితో చెలిమితో
కరుణగల్గి జగమెల్లను సుధాదృష్టిచే బ్రోచువా ॥రెందరో॥

6చరణము : హొయలుమీఱ నడలుగల్గు సరసుని సదా
కనుల జూచుచును, పులకశరీరులయి యానంద
పయోధినిమగ్నులయి ముదంబునను యశంబుగలవా ॥రెందరో॥

7చరణము : పరమభాగవత మౌనివరశశివిభాకర సనకసనందన దిగీశ
సురకింపురుష కనకకశిపుసుత నారద తుంబుర పవనసూను
బాలచంద్రధరశుకసరోజభవభూసురవరులు పరమపావనులు
ఘనులుశాశ్వతులు కమలభవసుఖముసదానుభవులుగాక॥ ॥రెందరో॥

8చరణము : నీమేను నామ వైభవమ్ములను నీ పరాక్రమ ధైర్యముల శాంత మా
నసము ఈవులను వచన సత్యమును రఘువర నీయెడ సద్భక్తియు
జనించకను దుర్మతములను కల్లజేసినట్టి నీమది
నెఱింగి సతతంబునను గుణభజనానంద కీర్తనము జేయువా ॥రెందరో॥

9చరణము : భాగవత రామాయణ గీతాది శ్రుతిశాస్త్ర పురాణపు మర్మములన్
శివాదిషణ్మతముల గూఢముల ముప్పది ముక్కోటి సురాంత
రంగముల భావముల నెఱిగి భావరాగలయాది సౌఖ్యము చే
చిరాయువుల్ గలిగి నిరవధిసుఖాత్ములై త్యాగరాజాప్తులైనవా ॥రెందరో॥

10చర : ప్రేమ ముప్పిరి గొను వేళ నామమును దలచేవారు
రామభక్తుడైన త్యాగరాజనుతునికి నిజదాసు ॥రెందరో॥

6 రాగము: బంగాళా తాళము: దేశాది

పల్లవి : గిరిరాజ సుతా తనయ! సదయ!

అనుపల్లవి : సురనాథముఖార్చిత పాదయుగ!
పరిపాలయ మా, మిభరాజముఖ!

చరణము : గణనాథ! పరాత్పర! శంకరా –
గమ వారినిధి రజనీకర!
ఫణిరాజకంకణ! విఘ్ననివా –
రణ! శాంభవ! శ్రీ త్యాగరాజనుత!

7 రాగము: తోడి తాళము: రూపక

పల్లవి : ఆరగింపవే, పా – లారగింపవే

అనుపల్లవి : (రఘు) వీర జనకజాకరపవిత్రతమౌ వెన్న పా ॥లా॥

చరణము : సారమైన దివ్యాన్నము – షడ్రసయుత భక్షణములు ॥లా॥
దారసోదరాదులతో, త్యాగరాజ వినుత! పా – ॥లా॥

8 రాగము: ధేనుక తాళము: దేశాది

పల్లవి : తెలియలేరు రామా! భక్తిమార్గమును

అనుపల్లవి : ఇలనంతట దిరుగుచును గలువరించెదరు గిని ॥తెలియ॥

చరణము : వేగలేచి నీట మునిగి భూతి బూసి,
వేళ్ళ నెంచి వెలికి శ్లాఘనీయులై,
బాగుగ పైక మార్జనలోలు లై,
రేగాని, త్యాగరాజనుత! ॥తెలియ॥

9 రాగము: ధన్యాసి తాళము: ఆది

పల్లవి : సంగీత జ్ఞానము భక్తివినా - సన్మార్గము గలదే? మనసా! ॥సంగీత॥

అనుపల్లవి : భృంగి నటేశ సమీరజ ఘటజ మ -
తంగ నాదాదు లుపాసించు ॥సంగీత॥

చరణము : న్యాయాన్యాయము దెలుసును, జగములు
మాయామయమని దెలుసును, దుర్గుణ
కాయకాది షడ్రిపుల జయించెడి
కార్యము దెలుసును, త్యాగరాజునికి ॥సంగీత॥

10 రాగము: వసంతభైరవి తాళము: ఆది

పల్లవి : రమారమణ! భారమా! నన్ను బ్రోవుమా, శ్రీకర! ॥రమారమణ॥

అనుపల్లవి : పుమానుడని గాదని నాతో దె -
ల్పుమా, నరోత్తమా! సమానరహిత! ॥రమారమణ॥

1చరణము : సరి నీ కెవ్వరు దొరకరని గర్వము,
ఆదియుగాక ధరలో జనులు మర్మ -
మెఱిగి నమ్ముకోలేరంటి, ధర్మాది
మోక్ష వరము లొసంగి భక్త -
వరుల గాచిన కీర్తి వింటి, మఱి మఱి
నన్నిందరిలో జెయిబట్టి బ్రోవ
శరణు జొచ్చితినయ్య, దరి నీవను
కొన్నాను, చరణమే గతియంటి ॥రమారమణ॥

2చరణము : స్మరణ దెలిసి యేలు పరమాత్ముడు
నీవేయన్నాను, పామరులతో
సరిబోయినటుల నీ గోచరములనే

బల్కుకొన్నాను, నా మాటలెల్ల -
కరుణతో నిజము జేయు, వరదా!
దండము లిడినాను, శ్రీరామరామా!
పరమపావననామా! శరజలోచన! నన్నా -
దరణ జేయుటకింత కరువైన వితమేమి? ॥రమారమణ॥

11 రాగము: లలిత తాళము: రూపకము

పల్లవి : సీతమ్మ మా యమ్మ - శ్రీరాముడు మా తండ్రి

అనుపల్లవి : వాతాత్మజ సౌమిత్రి - వైనతేయ రిపు మర్దన
ధాత భరతాదులు సో - దరులు మాకు, ఓ మనసా!

చరణం : పరమేశ వశిష్ఠ పరా - శర నారద శౌనక శుక
సురపతి గౌతమ లంబో - దర గుహ సనకాదులు
ధర నిజ భాగవతా గ్రే - సరు లెవరో వారెల్లను
వర త్యాగరాజునికి - పరమ బాంధవులు, మనసా! ॥సీతమ్మ॥

12 రాగము: గౌళిపంతు తాళము: ఆది

పల్లవి : తెర తీయగ రాద? నాలోని,
తిరుపతి వెంకట రమణ! మత్సరమను ॥తెరతీయగ॥

అనుపల్లవి : పరమ పురుష! ధర్మాది మోక్షముల
బార దోలుచున్నది, నాలోని ॥తెరతీయగ॥

1చరణము : మత్స్యము యాకలి! గొని గాలముచే
మగ్నమైన రీతి నున్నది:
అచ్చమైన దీప సన్నిధిని మరు
గడ్డబడి చెరచినట్లున్నది ॥తెరతీయగ॥

2చరణము : ఇరవొందగ భుజియించు సమయమున
నీగ దగులు రీతి నున్నది
హరి ధ్యానము జేయు వేళ చిత్తము
అంత్యజు వాడకు బోయినట్లున్నది ॥తెరతీయగ॥

3చరణము : వాగురమని తెలియక మృగ గణములు
వచ్చి తగులు రీతి నున్నది
వేగమె నీ మతము ననుసరించిన
త్యాగ రాజనుత! మద మత్సరమను ॥తెరతీయగ॥

13 రాగము:భైరవి తాళము:ఆది

పల్లవి : ఉపచారములను చేకొనవయ్య, ఉరగరాజశయన!
అనుపల్లవి : చపల కోటి నిభాంబరధర! శ్రీజానకీపతి! దయజేసి నా ॥ఉపచార॥
1చరణము : కపట నాటక సూత్ర ధారివై
కామిత ఫలము లొసగెడు రామ,
అపరిమిత నవరత్నముల్పొదిగిన
యపరంజి గొడుగు నీకే తగునయ్య ॥ఉపచార॥
2చరణము : మెరుగు తీగల రీతిని మెరసెడు
కఱకు బంగారు కాడ లమరిన,
శరదిందుద్యుతి సమానమౌ చా -
మర యుగములు నీకే తగునయ్య ॥ఉపచార॥
3చరణము : జాజులు సంపంగులు మరువపు విర
జాజులు కురువేరు వాసనలను వి -
రాజ మానమగు వ్యజనము, త్యాగ
రాజ వినుత! నీకే తగునయ్య ॥ఉపచార॥

14 రాగము:అమృతవాహిని తాళము: ఆది

పల్లవి : శ్రీరామ పాదమా! నీకృప - జాలునే, చిత్తమునకు రావే ॥శ్రీరామ॥
అనుపల్లవి : వారిజభవ సనక సనందన
వాసవాది నారదు లెల్ల పూజించు ॥శ్రీరామ॥
1చరణము : దారిని శిలయై తాపము తాళక
వారము కన్నీరును రాల్చగ,
శూర! అహల్యను జూచి బ్రోచితివి
యారీతి ధన్య సేయవే, త్యాగరాజగేయ! మా ॥శ్రీరామ॥

15 రాగము: సారమతి తాళము: ఆది

పల్లవి : మోక్షముగలదా? భువిలో జీవ - న్ముక్తులుగాని వారకు ॥మో॥
అనుపల్లవి : సాక్షాత్కార నీ సద్భక్తి - సంగీత జ్ఞాన విహీనులకు ॥మో॥
చరణము : ప్రాణానల సంయోగము వల్ల
ప్రణవ నాదము సప్తస్వరములై బరగ
వీణా వాదన లోలుడౌ శివమనో
విధ మెఱుగరు, త్యాగరాజ వినుత! ॥మో॥

16 రాగము: మార్గహిందోళము తాళము: దేశాది

పల్లవి : చలమేలరా? సాకేత రామ! ॥చలమేలరా॥
అనుపల్లవి : వలచి భక్తిమార్గముతోను నిన్ను
వర్ణించుచున్న నాతో ॥చలమేలరా॥
చరణము : ఎందుబోదు నే నేమి సేయుదును?
యెచ్చోట నే మొఱ బెట్టుదును?
దంధనాలతో బ్రొద్దు పోవవలెనా?
తాళజాలరా త్యాగరాజనుత! ॥చలమేలరా॥

17 రాగము: జయంతశ్రీ తాళము: దేశాది

పల్లవి : మరుగేలర? ఓ రాఘవ! ॥మరుగేలరా॥
అనుపల్లవి : మరుగేల? చరాచర రూప! పరా -
త్పర! సూర్య సుధాకర లోచన! ॥మరుగేలరా॥
చరణము : అన్ని నీవనుచు నంతరంగమున
తిన్నగ వెదకి - తెలుసుకొంటినయ్య
నిన్నెగాని మదిని నెన్నజాల నొరుల,
నన్ను బ్రోవవయ్యా, త్యాగరాజనుత! ॥మరుగేలరా॥

18 రాగము: హిందోళము తాళము: దేశాది

పల్లవి : మనసులోని మర్మమును దెలుసుకో;
మాన రక్షక! మరకతాంగ! నా ॥మనసులోని॥
అనుపల్లవి : ఇనకులాప్త నీవే గాని వే -
రెవరు లేరయా; ఆనంద హృదయ! ॥మనసులోని॥
చరణం : మునుపు ప్రేమ గల దొరవై, సదా
చనువు నేలినది గొప్పగాదయా;
కనికరంబుతో నీవేళ నా
కరము బట్టు, త్యాగరాజ వినుత! ॥మనసులోని॥

19 రాగము: హిందోళము తాళము: ఆది

పల్లవి : సామజవరగమన! సాధుహృ
త్సారసాబ్జపాల! కాలాతీత! విఖ్యాత!
అనుపల్లవి : సామనిగమజ సుధాయమ గాన వి
చక్షణ! గుణశీల! దయాలవాల! మాం పాలయ! ॥సామ॥

చరణం : వేద శిరో మాతృజ సప్తస్వర
నాదాచల దీప! స్వీకృత
యాదవకుల మురళీ వాదనవి
నోద! మోహన కర! త్యాగరాజవందనీయ! ॥సామ॥

20 రాగము: ఆభేరి తాళము: ఆది

పల్లవి : నగుమోము గనలేని నా జాలిదెలిసి
నన్ను బ్రోవగ రాదా? శ్రీ రఘువర! నీ

అనుపల్లవి : నగరాజధర! నీదు పరివార మెల్ల –
ఒగి బోధ జేసెడువారలు గారె? యిటు లుండుదురే? నీ ॥న॥

చరణం : ఖగరాజు నీ యానతి విని వేగ చనలేడో?
గగనాని కిలకు బహుదూరం బనినాడో?
జగమేలే పరమాత్మా! యెవరితో మొఱలిడుదు?
వగచూపకు తాళను నన్నేలుకోరా; త్యాగరాజనుత! ॥న॥

21 రాగము: ఖరహరప్రియ తాళము: త్రిపుట

పల్లవి : పక్కల నిలబడి గొలిచె ముచ్చట బాగ దెల్ప రాదా? ॥పక్క॥

అనుపల్లవి : చుక్కల రాయని గేరు మోముగల
సుదతి సీతమ్మ సౌమిత్రి రాముని కిరు ॥పక్క॥

చరణం : తనువుచే వందన మొనరించుచున్నారా?
చనువున నామకీర్తన సేయుచున్నారా?
మనసునదలచి మైమరిచియున్నారా?
నెనరుంచి త్యాగరాజునితో, హరిహరి! వీరిరు ॥పక్క॥

22 రాగము: ఖరహరప్రియ తాళము: ఆది

పల్లవి : చక్కని రాజమార్గము లుండగ
సందుల దూర నేల? ఓ మనసా! ॥చక్కని॥

అనుపల్లవి : చిక్కనిపాలు మీగడ యుండగ
చీయను గంగా సాగర మేల? ॥చక్కని॥

చరణం : కంటికి సుందరతరమగు రూపమె; ము –
క్కంటి నోట చెలగెడు నామమే; త్యాగరా –
జింటనే నెలకొన్నది దైవమే, యిటు –
వంటి శ్రీసాకేతరాముని భక్తియను ॥చక్కని॥



23 రాగము: ఖరహరప్రియ తాళము: రూపకము

పల్లవి : రామా! నీ సమాన మెవరు? – రఘువంశోద్ధారక! ॥రా॥

అనుపల్లవి : భామా మరువంపు మొలక! – భక్తియను పంజరపు చిలుక ॥రా॥

చరణం : పలుకు పలుకులకు తేనె – లొలుకు మాటలాడు సోద –
రులుగల హరి త్యాగరాజ – కులవిభూష! మృదు–సుభాష! ॥రా॥

24 రాగము: దేవామృతవర్షిణి తాళము: ఆది

పల్లవి : ఎవరని నిర్ణయించెదిరా! ని – న్నెట్లారాధించెదిరా!? నరవర ॥ఎవర॥

అనుపల్లవి : శివుడనో? మాధవుడనో? – కమలభవుడనో? పరబ్రహ్మనో? ॥ఎవర॥

చరణం : శివ మంత్రమునకు మాజీవము, మా –
ధవ మంత్రమునకు రాజీవము, యీ
వివరము దెలిసిన ఘనులకు మ్రొక్కెద –
వితరణ గుణ! త్యాగరాజ వినుత! ॥ఎవర॥

25 రాగము: శ్రీ తాళము: దేశాది

పల్లవి : నామ కుసుమములచే బూజించెడి
నరజన్మమే జన్మము; మనసా! ॥నామ॥

అనుపల్లవి : శ్రీమన్మానస కనక పీఠమ్మున
చెలగజేసికొని వరశివరామ ॥నామ॥

చరణం : నాద స్వరమను వర – నవరత్నపు –
వేదికపై, సకల లీలా వి –
నోదుని, పరమాత్ముని, శ్రీరాముని,
పాదములను త్యాగరాజ హృద్భూషణుని ॥నామ॥

26 రాగము: మధ్యమావతి తాళము: రూపక

పల్లవి : అలకలల్ల లాడగ గని – యా రాణ్ముని యెటు పొంగెనో?॥అలక॥

అనుపల్లవి : చెలువు మీరగను మారీచుని మద మణచెడి వేళ ॥అలక॥

చరణం : ముని గను సైగదెలిసి శివ – ధనువును విఱిచెడి సమయ –
మున త్యాగరాజ వినుతుని మోమున రంజిల్లు ॥అలక॥

27 రాగము: ఆభోగి తాళము: దేశాది

పల్లవి : నన్ను బ్రోవ నీ కింత తామసమా?
నాపై నేరమేమి బల్కుమా? ॥నన్ను॥

అనుపల్లవి : చిన్ననాడె నీ చెలిమి గలుగ గోరి –
చింతింప లేదా? శ్రీ రామ! ॥నన్ను॥

చరణం : నిజదాసవరులగు తమ్ములతో
నీవు బాగ బుట్టగలేదా?
గజరాజరక్షక! తనయులను
కనిపెంచలేదా? త్యాగరాజనుత! ॥నన్ను॥

28 రాగము: కళానిధి తాళము: దేశాది

పల్లవి : చిన్ననాడె నా చెయి బట్టితివి ॥చిన్న॥

అనుపల్లవి : ఎన్నరాని యూడిగము గైగొని
యెంతో నిన్ను, పాలమున సేతునని ॥చిన్న॥

చరణం : ఇట్టి వేళ విడనాడుదా మనియో;
యేలు కొందామనియో, యెంచినావో తెలియ;
గుట్టు బ్రోవవే, సుగుణ వారినిధి!
గొప్ప దైవమా! త్యాగరాజనుత! ॥చిన్న॥

29 రాగము: మంజరి తాళము: దేశాది

పల్లవి : పట్టి విడువరాదు నా చెయి బట్టి విడువరాదు నా చెయి ॥ప॥

అనుపల్లవి : పుట్టిననాడే నిజభక్తిని మెడ
గట్టి గుట్టు చెదరక బ్రోచి చెయి ॥ప॥

చరణం : నిత్యానిత్యములను బోధించి, కృత్యాకృత్యములను దెలిపించి,
ప్రత్యేకుడు నీవని కనిపించి, భృత్యుడైన త్యాగరాజు చెయి ॥ప॥

30 రాగము: శ్రీరంజని తాళము: రూపకము

పల్లవి : సొగసుగా మృదంగ తాళముల్ జతగూర్చి నిను
సొక్కజేయు ధీరుడెవ్వడో? ॥సొ॥

అనుపల్లవి : నిగమశిరోర్థము గల్గిన –
నిజ వాక్కులతో, స్వర శుద్ధముతో ॥సొ॥

చరణం : యతి విశ్రమ సద్భక్తివిరతి ద్రాక్షరస నవరస యుత –
కృతిచే భజియించు యుక్తి త్యాగరాజుని తరమా? శ్రీరామా ॥సొ॥

31 రాగము: శ్రీరంజని తాళము: ఆది

పల్లవి : మారుబల్క కున్నావేమిర? – మా మనోరమణ! ॥మారుబల్క॥

అనుపల్లవి : జారచోర భజన జేసితినా? సాకేతసదన! ॥మారుబల్క॥

చరణం : దూరభారమందు, నాహృద – యారవిందమందు, నెలకొన్న
దారి తెలిసి సంతసిల్లినట్టి – త్యాగరాజనుత! ॥మారుబల్క॥

32 రాగము: సాళగభైరవి తాళము: దేశాది

పల్లవి : సంగీత శాస్త్ర జ్ఞానము – సారూప్య సౌఖ్యదమే, మనసా! ॥సంగీత॥

అనుపల్లవి : శృంగార రసాద్యఖిల సార పూ –
రిత రామ కథానందాది యుత ॥సంగీత॥

చరణం : ప్రేమ మీర సుగుణ వాత్సల్యము,
శ్రీ మద్రమావరకటాక్షము,
నేమనిష్ఠయశోధనము గల్గునే,
నేర్పు గల్గు త్యాగరాజు నేర్చిన ॥సంగీత॥

33 రాగము: శుద్ధబంగాళ తాళము: ఆది

పల్లవి : రామభక్తి సామ్రాజ్య – మేమానవుల కబ్బునో? మనసా? ॥రామ॥

అనుపల్లవి : ఆ మానవుల సందర్శన – మత్యంత బ్రహ్మానందమే; ॥రామ॥

చరణం : ఈలగని వివరింప లేనె;
చాలా స్వానుభవ వేద్యమే;
లీలా సృష్ట జగత్రయములో
కోలాహల త్యాగరాజ నుతుడగు ॥రామ॥

34 రాగము: శుద్ధబంగాళ తాళము: ఆది

పల్లవి : తొలి నే జేసిన పూజా ఫలము
దెలిసెను; నా పాలి దైవమా! ॥తొలి॥

అనుపల్లవి : పలు విధముల నే దలచి కరగగ
బలుకక నీవటు నేనిటులనుండగ ॥తొలి॥

చరణం : సరివారలలో చౌకగ జేసి; ఉ –
దర పోషకులను పొరుగున జేసి;
హరిదాసరహితపురమున వేసి;
దరిజూప కుండగ, త్యాగరాజార్చిత ॥తొలి॥

35 **రాగము: ఉదయరవిచంద్రిక** **తాళము: దేశాది**

పల్లవి : ఎంత నేర్చిన, ఎంత జూచిన, - ఎంత వారలైన, కాంత దాసులె ।

అనుపల్లవి : సంతతంబు, శ్రీకాంతస్వాంత సి-
ద్ధాంతమైన మార్గచింత లేనివా ॥ఎం॥

చరణం : పరహింస పరభామాన్యధన - పరమాన వాపవాద
పరజీవనాదుల కన్యతమే - భాషించెదరయ్య, త్యాగరాజనుత

36 **రాగము: ముఖారి** **తాళము: రూపకము**

పల్లవి : ఎంతని నే వర్ణింతును? శబరీ భాగ్య ॥మెం॥

అనుపల్లవి : దాంతుల వర కాంతులు జగ - మంత నిండి యుండగ ॥నెం॥

చరణం : కనులార సేవించి - కమ్మని ఫలముల నొసగి,
తనువు పులకరించి పా - ద యుగములకు మ్రొక్కి
ఇనకుల పతి సమ్ముఖంబున - పునరావృత్తి రహిత పద -
ముసు బొందిన త్యాగరా - జ నుతురాలి పుణ్యంబును ॥ఎం॥

37 **రాగము: బృందావనసారంగ** **తాళము: దేశాది**

పల్లవి : కమలాప్తకుల కలశాబ్ధి చంద్ర!
కావవయ్య నను కరుణా సముద్ర! ॥కమలా॥

అనుపల్లవి : కమలా కళత్ర! కౌసల్యా సుపుత్ర!
కమనీయ గాత్ర! కామారి మిత్ర! ॥కమలా॥

చరణం : మును దాసుల బ్రోచినదెల్ల చాల
విని నీ చరణాశ్రితుడైవినయ్య;
కనికరంబున నాకభయమియ్యవయ్య;
వనజ లోచన! శ్రీ త్యాగరాజ వినుత! ॥కమలా॥

38 **రాగము: కానడ** **తాళము: రూపకము**

పల్లవి : శ్రీనారద! నాదసరసీరుహ భృంగ! శుభాంగ ॥శ్రీనారద॥

అనుపల్లవి : దీనమాన రక్షక! జగదీశ! వేష సంకాశ ॥శ్రీనారద॥

చరణం : వేద జనిత వర వీణా - వాదన తత్వజ్ఞ!
ఖేదకరత్రితాపరహిత! ఖేచర వినుత!
యాదవకులజాప్త! సదా - మోద హృదయ మునివర్య!
శ్రీద త్యాగరాజ వినుత! శ్రీకర! మాం పాలయ ॥శ్రీనారద॥

39 **రాగము: కన్నడగౌళ** **తాళము: ఆది**

పల్లవి : ఓరజూపు జూచేది న్యాయమా?
ఓ రఘూత్తమా! నీవంటి వానికి ॥ఓ॥

అనుపల్లవి : నీరజాక్ష! మును నీ దాసులకు - నీకేటి వాపులు? దెల్పవే, ॥ఓ॥

చరణం : మాన మించుకైన నీకు తోచలేక పో -
యినవైన మేమి? పుణ్య రూపమా!
దీన రక్షకా! శ్రితమానవ సం -
తాన! గాన లోల! త్యాగరాజనుత! ॥ఓ॥

40 **రాగము: కాంభోజి** **తాళము: రూపకము**

పల్లవి : రామ నన్ను బ్రోవరా - వేమొకో? లోకాభి ॥రామ॥

అనుపల్లవి : చీమలో బ్రహ్మలో - శివకేశవాదులలో,
ప్రేమమీర వెలుగుచుండు - బిరుదు వహించిన సీతా, ॥రామ॥

చరణం : మెప్పులకై కన్నతావు - నప్పు బడక వట్టివీగి
తప్పు పనులు లేక యుండు ప- త్యాగరాజ వినుత సీతా ॥రామ॥

41 **రాగము: కాంభోజి** **తాళము: రూపకము**

పల్లవి : ఉండేది రాముడొకడు - యూరక జెడిపోకు; మనస ॥ఉం॥

అనుపల్లవి : చండ మార్తాండ మధ్య - మండలమునను చెలంగు ॥చు॥

చరణం : తామసాది గుణ రహితుడు, - ధర్మాత్ముడు, సర్వసముడు,
క్షేమంకరుడు, త్యాగరాజ - చిత్తహితుడు, జగమునిండి ॥యుం॥

42 **రాగము: కాంభోజి** **తాళము: దేశాది**

పల్లవి : మా జానకి చెట్ట బట్టగ - మహరాజు వైతివి ॥మాజానకి॥

అనుపల్లవి : రాజ రాజవర! రాజీవాక్ష! విను
రావణారి యని రాజిల్లు కీర్తియు ॥మాజానకి॥

చరణం : కాన కేగి యాజ్ఞ మీరక మాయా -
కార మునిచి శిఖి చెంతనే యుండి,
దానవుని వెంటనే చని యశోక - తరు మూలనుండి,
వాని మాటలకు గోపగించి కంట - వధియించకయే యుండి,
శ్రీ నాయక! యశము నీకే గల్గ -
జేయ లేద? త్యాగరాజ పరిపాల! ॥మాజానకి॥

43 రాగము: సురటి తాళము: దేశాది

పల్లవి : గీతార్థము సంగీతానందము – నీ తావున జూడరా, ఓ మనస ॥గీతా॥

అనుపల్లవి : సీతాపతి చరణాబ్జము నిడుకొన్న
వాతాత్మజునికి బాగా దెలుసుర ॥గీతా॥

చరణం : హరిహర భాస్కర కాలాదికర్మము
లను మతముల మర్మముల నెఱింగిన
హరిహర రూపుడు – హరహయ వినుతుడు,
వర త్యాగరాజ – వరదుడు సుఖిరా ॥గీతా॥

44 రాగము: సరస్వతీమనోహరి తాళము: దేశాది

పల్లవి : ఎంత వేడుకొందు రాఘవ?
పంత మేలరా? ఓ రాఘవ! ॥ఎంత॥

అనుపల్లవి : చింత దీర్చుట కెంత మోడిర?
అంతరాత్మ! నా చెంతరాను, నే ॥ఎంత॥

చరణం : చిత్తమందు నిను జూచు సౌఖ్యమే
యుత్తమంబనుచు నుప్పొంగుచును,
సత్త మాత్రమా! చాల నమ్మితిని;
సార్వభౌమ! శ్రీ త్యాగరాజనుత! ॥ఎంత॥

45 రాగము: సామ తాళము: ఆది

పల్లవి : శాంతము లేక సౌఖ్యము లేదు; – సారస దళ నయన ॥శాంతము॥

అనుపల్లవి : దాంతునికైన వే – దాంతునికైన ॥శాంతము॥

1చరణము : దార సుతులు ధన ధాన్యము లుండిన
సారెకు జప తప సంపద గల్గిన ॥శాంతము॥

2చరణము : ఆగమ శాస్త్రము లన్నియు జదివిన
బాగుగ సకల హృద్భావము దెలిసిన ॥శాంతము॥

3చరణము : యాగాదికర్మము లన్నియు జేసిన
భాగవతు లనుచు బాగుగ బేరైన ॥శాంతము॥

4చరణము : రాజాధిరాజ! శ్రీ రాఘవ! త్యాగ –
రాజ వినుత! సాధు రక్షక! తన కుప ॥శాంతము॥

46 రాగము: మోహన తాళము: ఆది

పల్లవి : నను పాలింప నడచి వచ్చితివో? – నా ప్రాణనాథ! ॥నను॥

అనుపల్లవి : వనజనయన నీ మోముజూచుట జీ –
వనమని నెనరున – మనసుమర్మము దెలిసి ॥నను॥

చరణం : సురపతి నీలమణినిభతనువుతో
నురమున ముత్యపు సరులచయముతో
కరమున శర కోదండ కాంతితో
ధరణి తనయతో, త్యాగరాజార్చిత! ॥నను॥

47 రాగము: కాపినారాయణి తాళము: దేశాది

పల్లవి : సరససామదాన భేద దండ చతుర!
సాటి దైవమ వేగ – బ్రోవవే ॥సరస॥

అనుపల్లవి : పరమశాంభవాగ్రేసరుండనుచు
బల్కు రావణుడు తెలియలేక పోయె ॥సరస॥

చరణం : హితవు మాటలెంతో బాగాబల్కితివి
సతముగా నయోధ్య నిత్తునంటివి;
నత సహోదరుని రాజుచేసి, రాక –
హతము జేసితివి; త్యాగరాజ నుత! ॥సరస॥

48 రాగము: దేవగాంధారి తాళము: ఆది

పల్లవి : క్షీరసాగర శయన! నను – చింతల బెట్టగ వలెనా? రామ! ॥క్షీర॥

అనుపల్లవి : వారణ రాజును బ్రోవను వేగమె
వచ్చినది విన్నానురా; రామ! ॥క్షీర॥

చరణం : నారీమణికి జీర లిచ్చినది – నాడే నే విన్నానురా;
ధీరుడౌ రామదాసుని బంధము – దీర్చినది విన్నానురా;
నీరజాక్షికై నీరధి దాటిన నీ కీర్తిని విన్నానురా;
తారకనామ! త్యాగరాజనుత! – దయతో నన్నేలుకోర; ॥క్షీర॥

49 రాగము: పూర్ణచంద్రిక తాళము: ఆది

పల్లవి : పలుకవేమి నా దైవమా? – పరులు నవ్వేది న్యాయమా? ॥పలుక॥

అనుపల్లవి : అలుగకారణ మేమిరా? రామ! నీ
వాడించినటుల యాడిన నాతో ॥పలుక॥

చరణం : తల్లి దండ్రి భక్తి నొసగి రక్షించిరి;
తక్కిన వార లెంతో హింసించిరి,
తెలిసి యూరకుండెడి రెన్నాళ్ళురా?
దేవాది దేవ! త్యాగరాజునితో ॥పలుక॥

50 రాగము: మధ్యమావతి తాళము: ఆది

పల్లవి : వినాయకుని వలెను బ్రోవవే, నిను
వినా వేల్పు లెవరమ్మ? ॥వినాయకుని॥

అనుపల్లవి : అనాథరక్షకి! శ్రీ కామాక్షి! సుజనాఘమో -
చని! శంకరి! జనని! ॥వినాయకుని॥

1చరణము : నరాధములకును వరాలొసగనుం -
డరాములై భూసురాది దేవత -
లు రాయడిని జెందరాదు; దయ జూ -
డరాదా? కంచీపురాది నాయకి! ॥వినాయకుని॥

2చరణము : పితామహుడు జనహితార్థమైని -
న్ను తా తెలియ వేడ తాళి మిగల య -
వతార మెత్తె; యికను తామసము సే
య తాళజాలము; నతార్తి హారిణి! ॥వినాయకుని॥

3చరణము : పురాన దయచే గిరాలు మాకుని -
కి రాజేసి బ్రోచు రాజధరి! త్యా -
గరాజుని హృదయ సరోజ మేలై -
న సోదరి! పరాశక్తి! నను ॥వినాయకుని॥

51 రాగము: చిత్తరంజని తాళము: ఆది

పల్లవి : నాదతనుమనిశం, శంకరం!
నమామి; మే మనసా శిరసా ॥నాదతను॥

అనుపల్లవి : మోదకర నిగమోత్తమ సామ -
వేదసారం! వారం వారం ॥నాదతను॥

చరణం : సద్యోజాతాదిపంచక్ర్తజ
సరిగమపదనీ వర సప్తస్వర
విద్యాలోలం! విదళిత కాలం!
విమలహృదయ త్యాగరాజ పాలం! ॥నాదతను॥

52 రాగము: హంసధ్వని తాళము: దేశాది

పల్లవి : రఘునాయక! నీ పాదయుగ - రాజీవముల నే విడజాల; శ్రీ ॥రఘు॥

అనుపల్లవి : అఘజాలములఁ బారఁదోలి న -
న్నాదరింప నీవే దతిగాద? శ్రీ ॥రఘు॥

చరణం : భవ సాగరము దాట లేక నే
బహు గాసి బడి నీ మఱుఁగు జేరితిని

అవనిజాధిపా! శ్రితరక్షక!
ఆనందకర! శ్రీ త్యాగరాజనుత! ॥రాఘు॥

53 రాగము: పూర్ణరవి చంద్రిక తాళము: ఆది

పల్లవి : తెలిసి రామచింతనతో నామము - సేయవే ఓ మనసా! ॥తెలిసి॥

అనుపల్లవి : తలుపులన్ని నిలిపి నిమిషమైన
తారక రూపుని నిజ తత్వములను ॥తెలిసి॥

1చరణము : రామా యన చపలాక్షుల పేరు
కామాదులఁ బోరు వారి వేరు
రామా యన బ్రహ్మమునకుఁ బేరు
ఆమానవజననార్తులు దీరు ॥తెలిసి॥

2చరణము : అర్కమనుచు జిల్లేడు తరు పేరు
మర్కట బుద్ధులెట్లు దీరు?
అర్కుఁడనుచు భాస్కరునికిఁబేరు; కు -
తర్కమనెడి యంధకారము దీరు ॥తెలిసి॥

3చరణము : అజమనుచును మేషమునకుఁ బేరు
నిజ కోరిక లేలా గీడేరు?
అజుఁడని వాగీశ్వరునికిఁ బేరు
విజయము గల్గును; త్యాగరాజ నుతుని ॥తెలిసి॥

54 రాగము : కళ్యాణి తాళము : రూపకము

పల్లవి : భజన సేయవే ; మనసా! పరమ భక్తితో; ॥భజన॥

అనుపల్లవి : అజరుద్రాదులకు భూసురాదులకరుదైన రామ ॥భజన॥

చరణము : నాద ప్రణవ సప్తస్వర - వేద వర్ణ శాస్త్రపురా -
ణాది చతుష్షష్టి కళల - భేదము గలిగె ;
మోదకరశరీరమెత్తి - ముక్తి మార్గమును దెలియక
వాద తర్కమేల! శ్రీమ - దాది త్యాగరాజ నుతుని ॥భజన॥

55 రాగము : బిలహరి తాళము : దేశాది

పల్లవి : కనుగొంటినీ, శ్రీరాముని నేడు ॥కను॥

అనుపల్లవి : ఇనకులమందు - యింపుగాను బుట్టిన,
ఇలలోన సీతా - నాయకుని నేడు ॥కను॥

చరణము : భరత లక్ష్మణ శత్రుఘ్నులు కొలువ,
పవమానసుతుఁడు పాదములఁబట్ట,

ధీరులైన సుగ్రీవ ప్రముఖులు
వినుతి సేయ, త్యాగరాజనుతుని నేడు ॥కను॥

56 రాగము : పంతువరాళి తాళము : ఆది

పల్లవి : వాడేరా దైవము! మనసా! ॥వాడేరా॥

అనుపల్లవి : ఆడిన మాటలు తప్ప దనుచును
ఆచంద్రార్కము - గీర్తిఁగలిగిన ॥వాడేరా॥

1చరణము: దండి రక్కసుల మదమణచసునా
ఖండ లాది సురకోట్లకు భూ
మండల సుజనుల బాలింపను కో
దండ పాణి రూపముతో వెలసిన ॥వాడేరా॥

2చరణము : దారి దెలియ లేని యజ్ఞులకు భవ
నీరధి దాటి మోక్ష మందుటకు
నీరజారి ధరుఁడుపదేశించెడి
తారక నామముతోను వెలసిన ॥వాడేరా॥

3చరణము : ధాతృవినుతుడైన త్యాగరాజుని
చేత పూజలంది బాగుగ ప్ర
ద్యోతాన్వయమునను జనించి
సీతాపతి యని పేరు గలిగిన ॥వాడేరా॥

57 రాగము : మందారి తాళము : దేశాది

పల్లవి : పరలోకభయము లేక - భవపాశబద్ధులయ్యెదరు ॥పర॥

అనుపల్లవి : కరి వాజి శృంగారారామ శిబి
కాదులెల్ల మనకే గలిగెనని ॥పర॥

చరణము : కొన్న కాంతలను కన్న బిడ్డలను
వన్నె చీరలను వాన గుడిసెలను
తిన్నగాగని దైవలోకమని
తన్ను కోళ్ళలో, త్యాగరాజనుత! ॥పర॥

58 రాగము : కల్యాణి తాళము : ఆది

పల్లవి : ఏతావునరా నిలకడ నీకు?
యెంచి జూడ నగబడవు ॥ఏతావు॥

అనుపల్లవి : సీతా గౌరీ వాగీశ్వరి యను
శ్రీరూపములందా? గోవిందా? ॥ఏతావు॥

చరణము : భూకమలార్కానిలనభమందా?
లోక కోటులందా?
శ్రీకరుఁడగు త్యాగరాజ కరార్చిత
శివ మాధవ బ్రహ్మాదుల యందా? ॥ఏతావు॥

59 రాగము : తోడి తాళము : జంప (మిశ్రగతి)

పల్లవి : మున్ను రావణబాధ నోర్వక విభీ -
షణుఁడు మొఱబెట్టగ ; రామచంద్ర! ॥మున్ను॥

అనుపల్లవి : మన్నింతువనుచు కులబిరుదులను పొగడిన
మాట మరచితివో? శ్రీరామచంద్ర! ॥మున్ను॥

1చరణము : మను వజ్రబాధల నోర్వజాలకను
ఇనజుండు నిను, రామచంద్ర!
కొనియాడ పరితాపమున జూచి
వాని మది కొదవ దీర్చిన రామచంద్ర! ॥మున్ను॥

2చరణము : మును హేమకశిపు బాధల సహింపగలేక
మురహరియన, రామచంద్ర!
చనువుతో ప్రహ్లాదు సంతాప -
మును దీర్చి సౌఖ్య మొసగిన రామచంద్ర! ॥మున్ను॥

3చరణము : మున్ను నీ మహిమ నే విన్నదే గాని, స -
న్మునివంద్య! శ్రీరామచంద్ర!
పన్నగాధిప శయన! పాలించి నా వెతలు
పరిహరింపవే; రామచంద్ర! ॥మున్ను॥

4చరణము : రాజరాజ! విరాజవాహ! రవికులజలధి
రాజ! రాఘవ! రామచంద్ర!
రాజీవనేత్ర! భవస్తుత! త్యాగ
రాజవందిత రామచంద్ర! ॥మున్ను॥

60 రాగము : యదుకులకాంభోజి తాళము : ఝంప

పల్లవి : శ్రీరామ రఘురామ శృంగార రామయని
చింతించరాదె ఓ మనసా ॥శ్రీరామ॥

1చరణము : తళుకు చెక్కుల ముద్దు బెట్టు కౌసల్య మును
తపమేమి జేసెనో తెలియ
(కౌసల్య మును తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

2చరణము : దశరథుఁడు శ్రీరామ రారయని బిల్వ ముని
తపమేమి జేసెనో తెలియ
(దశరథుఁడు తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

3చరణము : తమిమీర పరిచర్య సేయ సౌమిత్రి ముని
తపమేమి జేసెనో తెలియ
(సౌమిత్రి ముని తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

4చరణము : తనవెంట చన జూచి యుప్పొంగ కౌశికుఁడు
తపమేమి జేసెనో తెలియ
(కౌశికుఁడు తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

5చరణము : తాపంబణగి రూపవతి యౌట కహల్య ముని
తపమేమి జేసెనో తెలియ
(అహల్య ముని తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

6చరణము : ధర్మాత్ము చరణంబు సోక శివచాపంబు
తపమేమి జేసెనో తెలియ
(శివచాపంబు తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

7చరణము : తన తనయ నొసగి కనులార గన జనకుండు
తపమేమి జేసెనో తెలియ
(ఆ జనకుండు తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

8చరణము : దహరంబు కరగ కరమును బట్ట జానకి –
తపమేమి జేసెనో తెలియ
(ఆ జానకి తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

9చరణము : త్యాగరాజాప్తయని పొగడ నాదర మౌని
తపమేమి జేసెనో తెలియ
(ఆ మౌని తపమేమి జేసెనో తెలియ) ॥శ్రీరామ॥

61 రాగము : శంకరాభరణము తాళము : ఖండలఘువు

పల్లవి : సీతాకల్యాణ వైభోగమే – రామ కల్యాణ వైభోగమే ॥సీతా॥

అనుపల్లవి : పవనజ స్తుతి పాత్ర పావన చరిత్ర
రవిసోమ వరనేత్ర రమణీయ గాత్ర ॥సీతా॥

1చరణము : భక్తజన పరిపాల భరిత శరజాల
భుక్తిముక్తిద లీల భూదేవ పాల ॥సీతా॥

2చరణము : పామరాసురభీమ పరిపూర్ణ కామ
శ్యామా జగదభిరామ సాకేతధామ ॥సీతా॥

3చరణము : సర్వలోకాధార సమరైకధీర
గర్వమానసదూర కనకాగధీర ॥సీతా॥

4చరణము : నిగమాగమ విహార నిరుపమ శరీర
నగధరాఘవిదార నత లోకాధార ॥సీతా॥

5చరణము : పరమేశనుత గీత భవజలధి పోత
తరణికుల సంజాత త్యాగరాజనుత ॥సీతా॥

62 రాగము : మధ్యమావతి తాళము : ఆది

పల్లవి : నగుమోము గలవాని నా మనోహరుని

అనుపల్లవి : జగమేలు శూరుని జానకీ వరుని ॥నగు॥

1చరణము : దేవాదిదేవుని దివ్య సుందరుని
శ్రీ వాసుదేవుని సీతారాఘవుని ॥నగు॥

2చరణము : సుజ్ఞాననిధిని సోమ సూర్య లోచనుని
అజ్ఞాన తమమును అణచు భాస్కరుని ॥నగు॥

3చరణము : నిర్మలాకారుని నిఖిలాఘహరుని
ధర్మాది మోక్షంబు దయచేయు ఘనుని ॥నగు॥

4చరణము : బాధతో పలుమారు పూజించి నే నా –
రాధింతు శ్రీ త్యాగరాజ సన్నుతుని ॥నగు॥

63 రాగము : జగన్మోహిని తాళము : రూపక

పల్లవి : శోభిల్లు సప్తస్వర సుందరుల భజింపవే మనసా

అనుపల్లవి : నాభి హృత్కంఠ రసన నాసాదులయందు ॥శోభిల్లు॥

చరణము : ధర ఋక్సామాదులలో వరగాయత్రీ హృదయమున
సుర భూసుర మానసమును శుభత్యాగ రాజాదులలో ॥శోభిల్లు॥

64 రాగము : శంకరాభరణ తాళము : ఆది

పల్లవి : స్వరరాగసుధారసయుత భక్తి
స్వర్గాపవర్గమురా ఓ మనసా ॥స్వర॥

అనుపల్లవి : పరమానందమనే కమలముపై
బక భేకములు చెలఁగేమి మనసా ॥స్వర॥

1చరణము : మూలాధారజనాద మెఱుఁగుటే
ముదమగు మోక్షమురా
కోలాహల లిప్తస్వర గృహముల
గుఱుతే మోక్షమురా ఓ మనసా ॥స్వర॥

2చరణము : మద్దెల తాళగతులు తెలియకనె
మర్దించుట సుఖమా
శుద్ధమనసు లేక భజనచేయుట
సూకరవృత్తిరా ఓ మనసా ॥స్వర॥

3చరణము : బహుజన్మములకు పైని జ్ఞానియై
బరగుట మోక్షమురా
సహజభక్తితో రాగజ్ఞాన
సహితుఁడు ముక్తుఁడురా ఓ మనసా ॥స్వర॥

4చరణము : రజత గిరీశుడు నగజకు దెల్పు స్వ
రార్ణవ మర్మములు
విజయముగల త్యాగరాజుఁడెఱుఁగే
విశ్వసించి దెలుసుకో మనసా ॥స్వర॥

65 రాగము : చారుకేశి తాళము : దేశాది

పల్లవి : ఆడమోడి గలదే రామయ్య మాట ॥లా॥

అనుపల్లవి : తోడునీడ నీవె యనుచు భక్తితో
గూడి పాదములఁ బట్టిన మాట ॥లా॥

చరణము : చదువులన్ని దెలిసి శంకరాంశుడై
సదయుడాశుగ సంభవుండు మ్రొక్క
కదలు తమ్ముని బల్కజేసితివి
గాకను త్యాగరాజేపాటి మాట ॥లా॥

66 రాగము : భైరవి తాళము : రూపక

పల్లవి : ఉపచారము జేసే వారున్నారని మరవకురా ॥ఉపచారము॥

అనుపల్లవి : కృప కావలెనని నేనీ కీర్తిని పల్కుచునుండగ ॥ఉపచారము॥

చరణము : వాకిటనే పదిలముగా వాతాత్మజుడున్నాడని
శ్రీకరులగు నీ తమ్ములు చేరియున్నారని
ఏకాంతమునను జానకి ఏర్పడియునదని
శ్రీకాంత పరులెవ్వరు శ్రీ త్యాగరాజవినుత ॥ఉపచారము॥

67 రాగము : కళావతి తాళము : ఆది

పల్లవి : ఎన్నడు చూతునో ఇనకులతిలక ని ॥ఎన్నడు॥

అనుపల్లవి : పన్నగశయన భక్తజనావన
పున్నమచందురుబోలు ముఖమ్మును ॥ఎన్నడు॥

చరణము : ధరణిజ సౌమిత్రి భరత రిపుఘ్న వా
నరయూథపతివరుడాంజనేయుడు
కరుణను ఒకరికొకరు వర్ణింప నా
దరణను బిలిచే నిను త్యాగరాజార్చిత ॥ఎన్నడు॥

68 రాగము : సారంగ తాళము : దేశాది

పల్లవి : ఎంత భాగ్యమో మాపాలఁ గల్గితివి
ఎవరీడు ముజ్జగములలో దన ॥ఎంత॥

అనుపల్లవి : చెంత జేరి సౌజన్యుడై పలికి
చింత బాగ తొలగించి బ్రోచితివి ॥ఎంత॥

చరణము : మున్ను మీ సమీపమున వెలయు స
న్మునులన్నెల నణిమాది లీలలచేఁ
దిన్నగాను పాలనఁ జేసినటు
నన్ను గాచితివి త్యాగరాజనుత ॥ఎంత॥

69 రాగము : తోడి తాళము : త్రిపుట

పల్లవి : ఎందుకు దయరాదురా శ్రీరామచంద్ర నీ ॥ఎందుకు॥

అనుపల్లవి : సందడియని మఱచితివో ఇందులేవో నీ ॥ఎందుకు॥

1చరణము : పారెకు దుర్విషయసార మనుభవించు
వారి చెలిమి సేయనేరక మేను
శ్రీరామ సగమాయె జూచి చూచి
నీరజదళనయన నిర్మలాపఘన ॥ఎందుకు॥

2చరణము : తీరని భవనీరధి యాఱడి సైరింప
నేరక భయమందగ బంకపత్ర
నీరువిత మల్లాడగ ఇట్టి ననుజూచి
నీరదాభశరీర నిరుపమ శూర ॥ఎందుకు॥

3చరణము : జాగేల ఇది సమయమేగాదు చేసితే
ఏ గతి బలుకవయ్య శ్రీ రామ నీ
వేగాని దరిలేదయ్య దీనశరణ్య
త్యాగరాజవినుత తారకచరిత ॥ఎందుకు॥

70 రాగము : తోడి తాళము : ఆది

పల్లవి : కొలువమరె గదా కోదండపాణి ॥కొలువ॥

అనుపల్లవి : నలువకుఁ బలుకుల చెలియకు రుక్మిణికి
లలితకు సీతకు లక్ష్మణుని కరుదైన ॥కొలువ॥

1చరణము : వేకువజామున వెలయచు దంబుర
జేకొని గుణములఁ జెలెవొంద బాడుచు
శ్రీ కరునికి శ్రితచింతామణికిని
ఆకలిదీరఁ బాలారగింపను జేసే ॥కొలువ॥

2చరణము : వినవయ్య నిరుపొద్దు వేళ నాథునికి
చనువున పన్నీట స్నానమ గావింప
ఘనునికి దివ్యభోజనమును బెట్టి క
మ్మని విడెమొసగుచు మఱవక సేవించే ॥కొలువ॥

3చరణము : భాగవతులుగూడి బాగుగా ఘననయ
రాగములచే దీపారాధన మొనరించి
వేగమె శ్రీహరి విరులపై బవళించి
జోకొట్టి త్యాగరాజు సుముఖుని లేపే ॥కొలువ॥

71 రాగము : శుద్ధ సీమంతిని తాళము : ఆది

పల్లవి : జానకీరమణ భక్త పారిజాత
పాహి సకలలోక శరణ ॥జానకీ॥

అనుపల్లవి : గానలోల ఘనతమాలనీల
కరుణాలవాల సుగుణశీల ॥జానకీ॥

చరణము : రక్తనళినదళ నయన నృపాల
రమణీయానన ముకురకపోల
భక్తహీనజన మదగజజాల
పంచవదన త్యాగరాజపాల ॥జానకీ॥

72 రాగము : శుద్ధసావేరి తాళము : ఆది

పల్లవి : దరిని తెలసుకొంటి త్రిపుర సుం
దరి నిన్నే శరణంటి ॥దరిని॥

అనుపల్లవి : మరుని జనకుడైన మా దశరథ కు
మారుని సోదరి దయాపరి మోక్ష ॥దరిని॥

1చరణము : అంబ త్రిజగధీశ్వరీ ముఖజిత విధు
బింబ మాదిపురమున నెలకొన్న కన
కాంబరి నమ్మినవారి కభీష్ట వ
రంబు లొసఁగు దీనలోకరక్షకి
అంబుజభవ పురుహూత సనందన
తుంబురు నారదులందరు నీదు ప

దంబునుగోరి సదా నిత్యానం
దాంబుధిలో నోలలాడుచుండే ॥దరిని॥

2చరణము : మహదైశ్వర్య మొసఁగి తొలికర్మ
గహనమును గొట్టి బ్రోచు తల్లి
గుహగజముఖజనని యరుణపంకే
రుహనయన యోగిహృత్సదన
తుహినాచలతనయ నీ చక్కని
మహిమాతిశయమ్ముల చేతను యీ
మహిలో మునిగణములు ప్రకృతి వి
రహితులై నిత్యానందులైన ॥దరిని॥

3చరణము : రాజిత మణిగణభూషిత మదగజ
రాజగమన లోకశంకరి దనుజ
రాజగురుని వాసవసేవ తన
కే జన్మఫలమో కనుగొంటిని
ఆజన్మము పెద్దలు తమ మదిలో
నీ జపమే ముక్తిమార్గమునుకొన
రాజశేఖరుండగు శ్రీ త్యాగ
రాజమనోహరి గౌరి పరాత్పరి ॥దరిని॥

73 రాగము : రీతిగౌళ తాళము : ఆది

పల్లవి : ద్వైతము సుఖమా? అద్వైతము సుఖమా? ॥ద్వైతము॥

అనుపల్లవి : చైతన్యమా విను సర్వసాక్షీ వి
స్తారముగాను దెల్పుము నాతో ॥ద్వైతము॥

చరణము : గగన పవన తపన భువనాద్యవనిలో
నగధరాజ శివేంద్రాది సురలలో
భగవద్భక్త వరాగ్రేసరులలో
బాగ రమించే త్యాగరాజార్చిత ॥ద్వైతము॥

74 రాగము : ఆభోగి తాళము : ఆది

పల్లవి : మనసునిల్ప శక్తి లేకపోతే
మధురఘంట విరుల పూజేమి జేయును ॥మనసు॥

అనుపల్లవి : ఘనదుర్మదుఁడై తా మునిగితే
కావేరి మందాకిని యెటు బ్రోచును ॥మనసు॥

చరణము : సోమిదమ్మ సొగసుగాంగ్రcగోరితే
సోమయాజి స్వర్గార్హుcడౌనా
కామక్రోధుcడు తపంబొనర్చితే
గాచి రక్షించునో త్యాగరాజనుత ॥మనసు॥

75 రాగము : నళినికాంతి తాళము : దేశాది

పల్లవి : మనవాలకించరాదటే
మర్మమెల్ల దెల్పెదనే మనసా ॥మనవాల॥

అనుపల్లవి : ఘనుడైన రామచంద్రుని
కరుణాంతరంగము తెలిసిన నా ॥మనవాల॥

చరణము : కర్మకాండ మతాకృష్టులై భవ
గహనచారులై గాసి జెందగ
కని మానవావతారుడై
కనిపించినాడే నడత త్యాగరాజు ॥మనవాల॥

76 రాగము : దేశికతోడి తాళము : రూపక

పల్లవి : రాజు వెడలెc జూతాము - రారె కస్తూరి రంగ ॥రాజు॥

అనుపల్లవి : తేజి నెక్కి సామంతరాజు లూడిగము సేయ
తేజరిల్లు నవరత్నపు - దివ్యభూషణములిడి రంగ ॥రాజు॥

చరణము : కావేరీ తీరమునను - పావనమగు రంగపురిని
శ్రీవెలయు చిత్రవీధి-లో వేడ్కగ రాగ
సేవను గని సురలు విరులచే - ప్రేమను బూజించగ
భావించి త్యాగరాజు - బాడగ వైభోగరంగ ॥రాజు॥

77 రాగము : కుంతల వరాళి తాళము : ఆది

పల్లవి : శరశర సమరైకశూర శరధిమదవిదార ॥శరశర॥

అనుపల్లవి : సురరిపు మూల బలుమరు తూల
గిరుల కనలసమమౌ శ్రీరామ ॥శరశర॥

చరణము : తొలిజేసిన పాపవనకుఠారమా
కలనైన సేయcగ లేని
బలువిలును విఱిచి వెలసిన శ్రీరఘు
కులవర బ్రోవుము త్యాగరాజనుత ॥శరశర॥

78 రాగము : సౌరాష్ట్ర తాళము : ఆది

పల్లవి : శ్రీగణపతిని సేవించరారే శ్రితమానవులారా ॥శ్రీగణపతి॥

అనుపల్లవి : వాగధిపతి సుమపూజలc జేకొని
బాగ నటింపుచును వెడలిన ॥శ్రీగణపతి॥

చరణము : పవననారి కేళాది జంబూఫలము లారగించి
ఘనతరంబునను మహిపై పదములు
ఘల్లుఘల్లన నుంచి
అనయము హరిచరణ యుగముల
హృదయాంబుజమున నుంచి
వినయమునను త్యాగరాజ వినుతుని
వివిధగతుల ధళంగుమని వెడలిన ॥శ్రీగణపతి॥

79 రాగము : చక్రవాక తాళము : రూపక

పల్లవి : సుగుణములే చెప్పు
సుందర రఘురామ ॥సుగుణములే॥

అనుపల్లవి : వగ లెఱుంగ లేక ఇటు
వత్తుననుచు దురాసచే ॥సుగుణములే॥

చరణము : స్నానాది సుకర్మంబులు
వేదాధ్యయనంబు లెఱుcగ
శ్రీనాయక క్షమియించుము
శ్రీత్యాగరాజవినుత ॥సుగుణములే॥

80 రాగము : పంతువరాళి తాళము : ఆది

పల్లవి : శివ శివ శివ యనరాదా? ఓరీ! ॥శివ॥

అనుపల్లవి : భవభయబాధల నణచుకోరాదా? ॥శివ॥

1చరణము : కామాదుల దెగకోసి పర
భామల పరుల ధనముల రోసి
పామరత్వము నెడబాసి, అతి
నీమముతో బిల్వార్చన జేసి ॥శివ॥

2చరణము : సజ్జనగణముల గాంచి ఓరీ శ్రీ
మజ్జగధీశ్వరులని మత నెంచి
లజ్జాదుల దొలగించి తన
హృజ్జలజమునను తాపూజించి ॥శివ॥

3చరణము : ఆగమముల నుతియించి, బహు
బాగులేని భాషలు చాలించి
భాగవతుల పోషించి ఓరి
త్యాగ రాజసన్నుతుడని యెంచి ॥శివ॥

81 రాగము : గానమూర్తి తాళము : దేశాది

పల్లవి : గానమూర్తే శ్రీకృష్ణవేణు
గానలోల త్రిభువనపాల పాహి ॥గాన॥

అనుపల్లవి : మానినీమణి శ్రీరుక్మిణి
మానసాపహార మారజనక దివ్య ॥గాన॥

చరణము : నవనీతచోర నందసత్కి శోర
నవమిత్రధీర నరసింహ శూర
నవమేఘతేజ నగజాసహజ
నరకాంతకాజ సతత త్యాగరాజ ॥గాన॥

82 గానము : మారువ ధన్యాసి తాళము : దేశాది

పల్లవి : మృదుభాషణా నతవిభీషణా ॥మృదు॥

అనుపల్లవి : సుదురాస మాన్నగ లేని నను
సుఖచిత్తుగా నెవరు సేతురే ॥మృదు॥

చరణము : వరదా నవాంబుద సమీరణ
వరదాఘనామర పాలక
దరహాస సద్గుణభూష పరాత్
పర త్యాగరాజ కరార్చిత ॥మృదు॥

83 రాగము : కల్యాణి తాళము : ఆది

పల్లవి : వాసుదేవ యని వెడలిన యీ దౌవారికుని గనరే ॥వాసు॥

అనుపల్లవి : వాసవాది సురపూజితుఁడై
వారిజనయనుని మదిని దలఁచుచును ॥వాసు॥

1చరణము : నీరుకావి ధోవతులను గట్టి
నిటలముననను శ్రీచూర్ణముఁ బెట్టి
నారి వెడలి యీ సభలోఁ జుట్టి
సారెకు బంగరు కోలను బట్టి ॥వాసు॥

2చరణము : మాటి మాటికిని మీసము దువ్వి
మన్మథరూపుఁడు తానని క్రొవ్వి

దాటి దాటి పడుచును తా నివ్వి
ధంబునఁ బలుకుచు పకపక నవ్వి ॥వాసు॥

3చరణము : బాగుమీర నటనము చేయుచును
పతితపావనుని తా వేఁడుచును
రాగ తాళగతులను బాడుచును
త్యాగరాజసన్నుతుని బొగడుచును

84 గానము : మాయామాళవ గౌళ తాళము : దేశాది

పల్లవి : మేరుసమానధీర ! వరద ! రఘు
వీర ! జూగతాము రారా మహా ॥మేరు॥

అనుపల్లవి : సారసార ఒయ్యారపు నడలను
నీరదకాంతిని నీ ఠీవిని మహా ॥మేరు॥

చరణము : అలకల ముద్దును తిలకపు తీరును
తళుకు జెక్కులచే తనరు నమ్మోమును
గళమున శోభిల్లు కనక భూషణముల
దళిత దుర్మానవ త్యాగరాజార్చిత ॥మేరు॥

85 రాగము : దేశ్యతోడి తాళము : ఝంప

పల్లవి : నే పొగడకుంటే నీ కేమి కొదవరా?
నీ మనసు దెలిసె గదరా ఓ రామ ॥నేపొగడ॥

అనుపల్లవి : ప్రాపుగల శుక సనక ప్రహ్లాద నారద
పరమేశ రుద్రాది భక్తులర్చింపగ ॥నేపొగడ॥

చరణము : భుజియింప బెట్ట సతి, బుధులు సామాజికులు
భజియింప సోదరులు పవనసూను-
డజ బిడౌజాది సురలాప్తులైనారు; నీ
రజనయన శ్రీ త్యాగరాజనుత! బాలుడగు ॥నేపొగడ॥

86 రాగము : హరికాంబోజి తాళము : దేశాది

పల్లవి : ఎంతరా నీతనకెంత పోనీ నీ
చెంత విడువజాల శ్రీరామ

అనుపల్లవి : అంతకారి నీచెంత జేరి, హనుమంతుడై కొలువలేదా ॥ఎంతరా॥

1చరణము : శేషుడు శివునికి భూషణుడు లక్ష్మణ
వేషియై వెలయ లేదా ॥ఎంతరా॥

2చరణము : శిష్టుడు మౌనివరిష్ఠుడు గొప్ప వ
శిష్ఠుడు హితుడు గాలేదా ॥ఎంతరా॥

3చరణము : నరవర నీకై సురగణమును దా
నములై కొలువలేదా ॥ఎంతరా॥

4చరణము : ఆగమోక్తమగు నీ గుణములు
శ్రీ త్యాగరాజు బాడగ లేదా ॥ఎంతరా॥

87 రాగము : రీతిగౌళ తాళము : రూపక

పల్లవి : రాగరత్నమాలికలచే
రంజిల్లునట హరిశత ॥రాగ॥

అనుపల్లవి : బాగ సేవించి సకల
భాగ్య మందుదాము రారే ॥రాగ॥

చరణము : నైగమషట్ఛాస్త్రపురా -
ణాగమార్థ సహితమట
యోగివరులు ఆనందము నొందే సన్మార్గమట
భాగవతోత్తములు కూడి పాడే కీర్తనములట
త్యాగరాజు కడతేర తారకమని చేసిన శత ॥రాగ॥

88 రాగము : తోడి తాళము : చాపు

పల్లవి : ఏమి చేసితే నేమి శ్రీరామ
స్వామి కరుణ లేనివా రిలలో ॥ఏమి॥

అనుపల్లవి : కామమోహ దాసులై శ్రీరాముని
కట్టు తెలియలేనివా రిలలో ॥ఏమి॥

1చరణము : హవము చేసితేనేమి కలిమికి పుత్రో
త్సవము కల్గితేనేమి భువిలో
నన్యబీజజనితునికొని యేమి
శివకర శ్రీరాముని దయలేని వా ॥ఏమి॥

2చరణము : మేడగట్టితేనేమి అందున లాంతతర్ జోడుగట్టితేనేమి
చేడియలను మెప్పించ దెలిసితేనేమి
ఈడు లేని రాముని దయలేనివా ॥ఏమి॥

3చరణము : ఇమ్ము గలిగితేనేమి, ఇల్లాలికి సొమ్ముబెట్టితేనేమి
కమ్మవిల్తుకేళిని తెలిసినేమి
తమ్మికంటివాని కరుణలేనివారిలలో ॥ఏమి॥

4చరణము : రాజ్యమేలితేనేమి, బహుజనులలో బూజ్యులైతేనేమి
ఆజ్యప్రవాహముతో నన్నమిడితేనేమి

పూజ్యుడైన రాముని దయలేని వారిలలో ॥ఏమి॥

5చరణము : గురువు తానైతేనేమి, కంటికి మేను గరువై తోచితేనేమి
వరమంత్ర మన్యుల కుపదేశించితేనేమి
వరత్యాగరాజనుతుని దయలేనివా ॥ఏమి॥

89 రాగము : పంతువరాళి తాళము : రూపక

పల్లవి : అప్ప రామభక్తి యెంతో గొప్పరా! మా ॥అప్ప॥

అనుపల్లవి : త్రిప్పటలను దీర్చి కంటిరెప్పవలెను గాచుమా ॥అప్ప॥

1చరణము : లక్ష్మీ దేవి వలచునా లక్ష్మణుండు గొలుచునా
సూక్ష్మబుద్ధిగల భరతుడు చూచి, చూచి సొలసునా మా ॥అప్ప॥

2చరణము : శబరి యెంగిలిఇచ్చునా, చంద్రధరుడు మెచ్చునా
అబల స్వయంప్రభకు దైవ, మచల పదవి నిచ్చునా మా ॥అప్ప॥

3చరణము : కపి వారిధి దాటునా కలికి రోటగట్టునా
అపరాధి త్యాగరాజు ఆనందము నొందునా మా ॥అప్ప॥

90 గానము : చక్రవాక తాళము : త్రిపుట

పల్లవి : ఎటుల బ్రోతువో తెలియదేకాంతరామయ్య ॥ఎటుల॥

అనుపల్లవి : కటకట నా చరితము కర్ణకఠోరమయ్యె ॥ఎటుల॥

చరణము : ఒట్టిగొడ్డురీతి భక్షించి తిరిగితి
పుట్టులోభులను పొట్టకై పొగడితి
దుష్టులతోఁ గూడి దుష్కృత్యములు సల్పి
రట్టుబడిన త్యాగరాజుని దయతో ॥ఎటుల॥

91 రాగము : కాంభోజి తాళము : ఆది

పల్లవి : ఎవరి మాట విన్నావో రావో యిందులేవో భళిభళి ॥ఎవరి॥

అ.ప : అవనిలో నార్షేయ పౌరుషేయమది చోద్యమెఱుఁగ లేనయ్య ॥ఎవరి॥

చరణము : భక్తాపరాధీనుడనుచు పరమ భాగవతుల
వ్యక్తరూపుఁడై పలికిన ముచ్చట యుక్తమనుచునుంటి
శక్తిగల మహాదేవుఁడు నీవని సంతోషమున నుంటి
సత్త చిత్తుడగు త్యాగరాజనుత సత్యసంధు డనుకొంటి నిలలో ॥ఎవరి॥

92 రాగము : పూర్వికల్యాణ తాళము : రూపక

పల్లవి : జ్ఞానమొసఁగ రాదా గరుడగమన వాదా ॥జ్ఞాన॥

అనుపల్లవి : నీ నామముచే నా మది నిర్మలమైనది ॥జ్ఞాన॥

చరణము : పరమాత్ముడు జీవాత్ముండు పదునాలుగు లోకములు
నర కిన్నర కింపురుష నారదాది మునులు
పరిపూర్ణ నిష్కళంక నిరవధి సుఖదాయక
వర త్యాగరాజార్చిత వారము తాననే ॥జ్ఞాన॥

93 గానము : హంసనాద తాళము : దేశాది

పల్లవి : బంటురీతి కొలు వీయవయ్య రామ ॥బంటు॥

అనుపల్లవి : తుంటవింటివాని మొదలైన మదా
దులc బట్టి నేలc గూలc జేయు నిజ ॥బంటు॥

చరణము : రోమాంచమనే ఘనకంచుకము
రామభక్తుcడనే ముద్రబిళ్ళయు
రామనామ మనే వరఖడ్గ మిని
రాజిల్లునయ్య త్యాగరాజునికే ॥బంటు॥

94 రాగము : బహుదారి తాళము : ఆది

పల్లవి : బ్రోవ భారమా రఘురామ
భువనమ్మెల నీవై నన్నొకని ॥బ్రోవ॥

అనుపల్లవి : శ్రీ వాసుదేవ అండకోట్లకు
క్షిని ఉంచుకోలేదా నన్ను ॥బ్రోవ॥

చరణము : కలశాంబుధిలో దయతో నను
రులకై యదిగాక గోపి
కలకై కొండలెత్తలేదా
కరుణాకర త్యాగరాజుని ॥బ్రోవ॥

95 రాగము : మలయమారుత తాళము : రూపకం

పల్లవి : మనసా ఎటులోర్తునే నా - మనవి చేకొనవే ఓ ॥మనసా॥

అనుపల్లవి : దినకరకుల భూషనుని - దీనుడవై భజనచేసి
దినము గడుపుమనిన నీవు - వినవదేల గుణవిహీన ॥మనసా॥

చరణము : కలిలో రాజస తామస గుణములు - గలవారి చెలిమి
కలసిమెలసి తిఋగుచు మఱి - కాలము గడపకనే
సులభముగాc కడతేరను - సూచనలను దెలియcజేయు
ఇలను త్యాగ రాజుమాట - వినవదేల గుణవిహీన ॥మనసా॥

96 రాగము : శంకరాభరణము తాళము : రూపకం

పల్లవి : మనసు స్వాధీనమైన యా ఘనునికి
మరి మంత్రతంత్రము లేల? ॥మనసు॥

అనుపల్లవి : తనను తాను గాదని యెంచువానికి
తపసు చేయనేల దశరథబాల? ॥మనసు॥

1చరణము : అన్ని నీవనుచు యెంచినవానికి
యాశ్రమ భేదము లేల
కన్ను గట్టు మాయలని యెంచువానికి
కాంతల భ్రమలేల దశరథబాల ॥మనసు॥

2చరణము : ఆ జన్మము దుర్విషయ రహితునికి గ
తాగత మికయేల?
రాజరాజేశ నిరంజన నిరుపమ
రాజవదన త్యాగరాజ వినుత ॥మనసు॥

97 రాగము : శహన తాళము : ఆది

పల్లవి : వందనము రఘునందన సేతు
బంధన భక్తచందన రామ ॥వంద॥

1చరణము : శ్రీదమానాతో వాదమా? నే
భేధమా? ఇది మోదమా? రామ ॥వంద॥

2చరణము : శ్రీరమా హృచ్చారమా బ్రోవ
భారమా రాయబారమా రామ ॥వంద॥

3చరణము : వింటిని నమ్ముకొంటిని శర
ణంటిని రమ్మంటిని రామ ॥వంద॥

4చరణము : ఓడను భక్తి వీడను నొరుల
వేడను నీవాడను రామ ॥వంద॥

5చరణము : కమ్మని విడె మిమ్మని వరము
కొమ్మని పలుక రమ్మని రామ ॥వంద॥

6చరణము : న్యాయమా నీకాదయమా ఇంక
హేయమా మునిగేయమా రామ ॥వంద॥

7చరణము : చూడుమీ కాపాడుమీ మమ్ము
పోడిమిగాc గూడుమీ రామ ॥వంద॥

8చరణము : క్షేమము దివ్యధామము నిత్య
నేమము రామనామము రామ ॥వంద॥

9చరణము : వేగరా కరుణాసాగర శ్రీ
త్యాగరాజుని హృదయాకర రామ ॥వంద॥

98 రాగము : అఠాణా తాళము : రూపక

పల్లవి : నారద గానలోల నతజనపరిపాల ॥నారద॥

అనుపల్లవి : నీరదసమనీల నిరుపమగుణశీల ॥నారద॥

చరణము : నీవులేక యే తనువులు నిరతముగా నడచును?
నీవు లేక యే తరువులు నిక్కముగా మొలచును?
నీవులేక యే వానలు నిత్యముగా మెరియును?
నీవులేక త్యాగరాజు నీ గుణముల నెటు బాడును? ॥నారద॥

99 రాగము : రవిచంద్రిక తాళము : ఆది

పల్లవి : నిరవధికసుఖద నిర్మల రూప నిర్జతముని శాప ॥నిరవధిక॥

అనుపల్లవి : శరధిబంధన నతసంక్రందన
శంకరాది గీయమాన సాధుజన సుఖధన ॥నిరవధిక॥

చరణము : మామవమరకత మణినిభ దేహ
శ్రీమపరాక్రమ భీమకరార్చిత
తామసరాజస మానవదూర
త్యాగరాజ వినుత చరణ ॥నిరవధిక॥

100 రాగము : తోడి తాళము : రూపకం

పల్లవి : వెడలెను కోదండ పాణి
అనుజ సౌమిత్రితో గూడి ॥వెడలెను॥

అనుపల్లవి : పుడమిలో జనులెల్ల పొగడ
పూజితుడై మునితో గూడి ॥వెడలెను॥

చరణము : శిరమున కొండెయు జార
ఉరమున హారములు మెరయ
కరమున శరచోపములు
ఘనముగ మెరయా
సురుచిర వాద్యములు మ్రోగ
సురు లెల్లను స్తుతిచేయ
వరత్యాగరాజ నుతుడు
వసుధభారమును బాప ॥వెడలెను॥

సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు

1. గాయతివనమాలీ

గీ॥ గాయతి వనమాలీ మధురం, గాయతి వనమాలీ। ॥గాయతి॥

1: పుష్పసుగంధి సుమలయ సమీరే।
మునిజన సేవిత యమునాతీరే ॥గాయతి॥

2: పూజిత శుకపిక ముఖఖగకుంజే।
కుటిలాలక బహునీరదపుంజే ॥గాయతి॥

3: తులసీదామ విభూషణ హారీ।
జలజభవస్తుత సద్గుణ శౌరీ ॥గాయతి॥

4: పరమహంస హృదయోత్సవకారీ।
పరిపూరిత మురళీరవధారీ ॥గాయతి॥

5: గోవింద జయజయ గోపాల జయజయ।
రాధారమణ హరి గోవింద జయజయ। ॥గాయతి॥

2. భజరేయదు నాథమ్

శ్లో॥ వందే నవఘనశ్యామం, పీతకౌశేయవాసమ్ –
సానందం సుందరం శుద్ధం, శ్రీ కృష్ణం ప్రకృతేః పరమ్ –

గీ॥ భజరే యదునాథం, మానస,
భజరే యధునాథమ్। ॥భజరే॥

1. గోపవధూపరిరంభణలోలం।
గోపకిశోర మద్భుతలీలమ్ ॥భజరే॥

2. కపటాంగీకృత మానుషవేషం।
కపటనాట్యకృత కృత్స్నుసువేషమ్ ॥భజరే॥

3. పరమహంసహృత్తత్త్వస్వరూపం।
ప్రణవపయోధర ప్రణవస్వరూపమ్ ॥భజరే॥

3. స్మర వారం వారమ్

శ్లో॥ చిదానందాకారం శ్రుతిసరసంసారం సమరసం।
నిరాధారాధారం భవజలధిపారం పరగుణమ్॥
రమాగ్రీవాహారం వ్రజవనవిహారం హరనుతం।
సదా తం గోవిందం పరమసుఖకందం భజత రే॥

గీ॥ స్మర వారం వారం, చేతః స్మర నందకుమారమ్॥

1. గోపకుటీరపయోఘృతచోరం –
గోకులబృందావనసంచారమ్॥ ॥స్మర॥

2. వేణురవామృతపానకిశోరం
విశ్వస్థితిలయ హేతువిహారమ్ ॥స్మర॥

3. పరమహంసహృత్పంజరకీరం –
పటునత ధేనుక బకసంహారమ్ ॥స్మర॥

నా॥ భక్తవత్సల గోవిందా – భాగవతప్రియ గోవిందా –
పతితపావన గోవిందా – పరమదయాళో గోవిందా –
నందముకుంద గోవిందా – నవనీత చోరా గోవిందా –
వేణువిలోలా గోవిందా – విజయగోపాలా గోవిందా –

4. పిబరే రామ రసమ్

శ్లో॥ వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామండపే।
మధ్యేపుష్పక మాసనే మణిమయే విరాసనే సంస్థితమ్।
అగ్రేవాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం।
వ్యాఖ్యాతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్॥

గీ॥ పిబ రే రామరసం రసనే।
పిబ రే రామరసమ్॥ ॥పిబరే॥

1. దూరీకృత పాతకసంసర్గం।
పూరితనానావిధ ఫలవర్గమ్ ॥పిబరే॥

2. జననమరణ భయశోకవిదూరం।
సకలశాస్త్ర విగమాగమసారమ్ ॥పిబరే॥

3. పరిపాలిత సరసిజగర్భాండం।
పరమపవిత్రీకృత పాషండమ్ ॥పిబరే॥

4. శుద్ధపరమహంస ఆశ్రమగీతం।
శునశౌనక కౌశికముఖపీతమ్ ॥పిబరే॥

5. చింతా నాస్తికిల

శ్లో॥ ఆకాశవ ల్లేపవిదూరగోఽహం –
ఆదిత్యవ ద్భాస్యవిలక్షణోఽహమ్–
ఆహార్యవన్నిత్యవినిశ్చలోఽహం –
అంభోధివ త్పారవివర్జితో ఽహమ్.

గీ॥ చింతా నాస్తికిల తేషాం –
చింతా నాస్తికిల ॥చింతా॥

1. శమదమకరుణాసంపూర్ణానాం –
సాధుసమాగమసంకీర్ణానామ్॥ ॥చింతా॥

2. కాలత్రయజితకందర్పానాం –
ఖండితసర్వేంద్రియదర్పాణామ్. ॥చింతా॥

3. పరమహంసగురుపదచిత్తానాం –
బ్రహ్మానందామృతమత్తానామ్। ॥చింతా॥

6. మానస సంచరరే బ్రహ్మణి

(శ్రీ సదాశివబ్రహ్మేంద్రకృతము)

శ్లో॥ ఏష స్వయంజ్యోతి రనంతశక్తిః।
ఆత్మాఽప్రమేయః సకలానుభూతిః
యమేవ విజ్ఞాయ విముక్తబంధో।
జయ త్యయం బ్రహ్మవిదుత్తమోత్తమః॥

గీ॥ మానస సంచర రే బ్రహ్మణి। మానస సంచర రే॥ ॥మానస॥

1. మదశిఖిపింఛాలంకృతచికురే।
మహనీయకపోలవిజితముకురే॥ ॥మానస॥

2. శ్రీరమణీకుచదుర్గవిహారే।
సేవక జనమందిర మందారే॥ ॥మానస॥

3. పరమహంసముఖచంద్రచకోరే।
పరిపూరితమురళీరవధారే॥ ॥మానస॥

నా॥ భక్తవత్సల గోవిందా। భాగవతప్రియ గోవిందా
పతితపావన గోవిందా। పరమదయాళో గోవిందా।
నందముకుంద గోవిందా । నవనీతచోర గోవిందా ।
వేణువిలోలా గోవిందా। విజయగోపాలా గోవిందా॥

7. నహిరే నహి శంకా

శ్లో॥ రవే ర్వృథా కర్మణి సాక్షిభావో।
వహ్నే ర్వృథా దాహనియామకత్వమ్।
రజ్జో ర్వృథా రోపితవస్తుసంగః।
తథైవ కూటస్థచిదాత్మనో మే॥

గీ॥ నహి రే నహి శంకా కాచిత్। నహి రే నహి శంకా।

1. అజ మక్షర మద్వైత మనంతం।
ధ్యాయంతి బ్రహ్మ పరం శాంతమ్ ॥నహిరే॥

2. యే త్యజంతి బహుతరపరితాపం।
యే భజంతి సచ్చిత్సుఖరూపమ్ ॥నహిరే॥

3. పరమహంస గురుభణితం గీతం।
యే పఠన్తి నిగమార్థసమేతమ్ ॥నహిరే॥

8. భజరే గోపాలమ్

శ్లో॥ బద్ధేనాంజలినా నతేన శిరసా గాత్రైఃసరోమోద్గమైః।
కంఠేన స్వరగద్గదేన నయనే నోద్గీర్ణ బాష్పాంబునా।
నిత్యం త్వచ్చరణారవిందయుగళధ్యానామృతాస్వాదినాం।
అస్మాకం సరసీరుహాక్ష సతతం సంపద్యతాం జీవితమ్॥

గీ॥ భజరే గోపాలం మానస, భజ రే గోపాలమ్॥ ॥భజరే॥

1. భజ గోపాలం భజితకుచేలం।
త్రిజగన్మూలం దితిసుత కాలమ్ ॥భజరే॥

2. ఆగమసారం యోగవిచారం।
భోగశరీరం భువనాధారమ్ ॥భజరే॥

3. కదరనకుఠారం కలుషవిదూరం।
మదనకుమారం మధుసంహారమ్ ॥భజరే॥

4. నతమందారం నందకిశోరం।
హతచాణూరం హంసవిహారమ్ ॥భజరే॥

శ్లో॥ వంశీ విభూషిత - కరాన్నవనీరదాభాత్।
పీతాంబరాదరుణ - బింబఫలాధరోష్ఠాత్।
పూర్ణేందు సుందర ముఖా - దరవింద నేత్రాత్।
కృష్ణాత్పరం కిమపి తత్త్వ - మహం నజానే।

9. బ్రూహిముకుందేతి

గీ॥ బ్రూహిముకుందేతి, రసనే, బ్రూహి ముకుందేతి।

1. కేశవ మాధవ గోవిందేతి।
కృష్ణానంద సదానందేతి ॥బ్రూహి॥

2. రాధారమణ హరే రామేతి।
రాజీవాక్ష ఘనశ్యామేతి ॥బ్రూహి॥

3. గరుడగమన నందకహస్తేతి।
ఖండితదశకంధరమస్తేతి ॥బ్రూహి॥

4. అక్రూరప్రియ చక్రధరేతి।
హంసనిరంజన కంసహరేతి ॥బ్రూహి॥

10. ఖేలతి మమ హృదయే

శ్లో॥ జయతు జయతు మంత్రం జన్మసాఫల్యమంత్రం।
జననమరణభేద క్లేశవిచ్ఛేదమంత్రమ్।
సకలనిగమమంత్రం సర్వశాస్త్రైకమంత్రం।
రఘుపతినిజమంత్రం రామరామేతి మంత్రమ్॥

గీ॥ ఖేలతి మమ హృదయే రామః।
ఖేలతి మమ హృదయే। ॥ఖేలతి॥

1. మోహమహార్ణవ తారణకారీ।
రాగద్వేషముఖాసుర మారీ ॥ఖేలతి॥

2. శాంతివిదేహసుతా సహచారీ।
దహరాయోధ్యా నగరవిహారీ ॥ఖేలతి॥

3. పరమహంస సామ్రాజ్యోద్ధారీ।
సత్యజ్ఞానానంద శరీరీ ॥ఖేలతి॥

నా॥ రామరామ రామరామ రామరామ తారకం।
రామకృష్ణ వాసుదేవ భక్తిముక్తిదాయకమ్।
జానకీమనోహరం సర్వలోకనాయకం।
శంకరాది సేవ్యమాన పుణ్యనామకీర్తనమ్

11. చేతః శ్రీరామమ్

శ్లో॥ చిదాకారో ధాతా పరమసుఖదః పావనతనుః।
మునీంద్రైః యోగీంద్రైః యతిపతిసురేంద్రైః హనుమంతా।
సదా సేవ్యః పూర్ణో జనకతనయాంకః సురగురూ।
రమానాథో రామో రమతు మమ చిత్తే తు సతతమ్॥

గీ॥ చేతః శ్రీరామం చింతయ జీమూతశ్యామమ్॥

1. అంగీకృత తుంబురుసంగీతం -
హనుమద్గవయ గవాక్షసమేతమ్ ॥చేతః॥

2. నవరత్నస్థాపితకోటీరం -
నవతులసీదళ కల్పితహారమ్ ॥చేతః॥

3. పరమహంస హృద్గోపురదీపం।
చరణదలిత మునితరుణీశాపమ్ ॥చేతః॥

12. క్రీడతి వనమాలీ

శ్లో॥ సర్వరూపధరం శాంతం, సర్వనామధరం శివమ్।
సచ్చిదానంద మద్వైతం, ఆత్మానం తం ఉపాస్మహే॥
గీ॥ క్రీడతి వనమాలీ గోష్ఠే, క్రీడతి వనమాలీ-

1. ప్రహ్లాదపరాశర పరిపాలీ-
పవనాత్మజజాంబవ దనుకూలీ ॥క్రీడతి॥
2. పద్మాకుచ పరిరంభణశాలీ-
పటుతర శాసితమాలిసుమాలీ ॥క్రీడతి॥
3. పరమహంసవర కుసుమసుమాలీ
ప్రణవపయోరుహ గర్భకపాలీ ॥క్రీడతి॥

13. భజరే రఘువీరమ్

శ్లో॥ శ్రీరామచంద్రచరణౌ మనసా స్మరామి।
శ్రీరామచంద్రచరణౌ వచసా గృణామి।
శ్రీరామచంద్రచరణౌ శిరసా నమామి।
శ్రీరామచంద్రచరణౌ శరణం ప్రపద్యే॥
గీ॥ భజరే రఘువీరం మానస।
భజరే రఘువీరమ్॥ ॥భజరే॥

1. అంబుదడింభ విడంబనగాత్రం।
అంబుదవాహన నందనదాత్రమ్ ॥భజరే॥
2. కుశికసుతార్పిత కార్ముక వేదం।
వశిహృదయాంబుజ భాస్కరపాదమ్ ॥భజరే॥
3. కుండలమండన మండితకర్ణం।
కుండలభంజక మద్భుతవర్ణమ్ ॥భజరే॥
4. దండిత సుంద సుతాదికవీరం।
మండిత మనకులమాశ్రయశౌరిమ్ ॥భజరే॥
5. పరమహంస మఖిలాగమ వేద్యం।
పరమవేద మకుటప్రతిపాద్యమ్ ॥భజరే॥
6. కాలాంభోధర కాంతశరీరం।
కౌశికశుక శౌనకపరివారమ్ ॥భజరే॥
7. కౌసల్యాద శరథ సుకుమారం॥
కలికల్మషభయ గహనకుఠారమ్॥ ॥భజరే॥

8. పరమహంస హృత్పద్మవిహారం।
ప్రతిహతదశముఖ బలవిస్తారమ్ ॥భజరే॥

14. సర్వం బ్రహ్మమయమ్

(శ్రీ సదాశివబ్రహ్మేంద్రకృతము)

గీ॥ సర్వం బ్రహ్మమయం రే రే । సర్వం బ్రహ్మమయమ్। ॥సర్వం॥

1. కిం వచనీయం కిమవచనీయం।
కిం రచనీయం కిమరచనీయమ్॥ ॥సర్వం॥
2. కిం పఠనీయం కిమపఠనీయం।
కిం భజనీయం కిమభజనీయమ్॥ ॥సర్వం॥
3. కిం బోధవ్యం కిమబోధవ్యం।
కిం భోక్తవ్యం కిమభోక్తవ్యమ్॥ ॥సర్వం॥
4. సర్వత్ర సదాహం సధ్యానం।
కర్తవ్యం భో ముక్తినిధానమ్ ॥సర్వం॥

పురందరదాసు కీర్తనలు

1. రాగము: హంసధ్వని తాళం: త్రిపుటం

పల్లవి :శరణు సిద్ధి వినాయకా, శరణు విద్యాప్రదాయకా ॥శరణు॥
అ.ప: శరణు పార్వతితనయమారుతి, శరణు మూషికవాహనా ॥శరణు॥
1చర: నిటలనేత్రసా దేవిసుతనే నాగయజ్ఞోపవీతనె
కటియసూత్రద కోమలాంగనె కర్ణకుండలధారనే ॥శరణు॥
2చర: బట్టముత్తిన పదకహారనే బాహుహస్త చతుష్టనే
యిట్టతొడుగెయ, హేమకంకణ, పాశ అంకుశధారనే ॥శరణు॥
3చర: కుక్షి మహలంబోదరనే, ఇక్షు చాపన గెలిదనే
పక్షివాహన శ్రీపురందర, విఠ్ఠలన నిజదాసనే. ॥శరణు॥

2 రాగము: అఠాణా తాళము: రూపకం

పల్లవి: నీన్యాకో నిన్న హంగ్యాకో - రంగ
నిన్న నామదబల వొందిద్దరే సాకో ॥నీన్యా॥
1చర: కరిమకరిగెసిక్కి మొరెయిడుతిరు వాగ
పరమపురుష హరినామవే కాయితో ॥నీన్యా॥

2చర: ప్రహ్లాదన పిత బాధిసుతిరువాగ
నరహరి యెంబ నామవే కాయ్తొ. ||నీన్యా||
3చర: నారియసభెయల్లిసిరెయసెళెవాగ
కృష్ణ కృష్ణ యెంబ నామవే కాయ్తొ ||నీన్యా||
4చర: యమన దూతరు బందు ఆజామిళ నెళెవాగ
నారాయణనెంబ నామవే కాయ్తొ ||నీన్యా||
5చర: అమర ఈమర ధ్యానిసు తిరువాగ
రామరామ యెంబ నామవే కాయ్తొ ||నీన్యా||
6చర: హసుళె ఆ ధృవరాయ అడవిగె పోపాగ
వాసుదేవ నెంబ నామవే కాయ్తొ ||నీన్యా||
7చర: నిన్న నామకె సరి కాణెను జగదొళు
ఘన్న మహిమ సిరి పురందర విఠల ||నీన్యా||

3 రాగం: నాట తాళం: జంపె

పల్లవి: జయ జానకీ కాంత - జయ సాధుజన వినుత
జయతు మహిమానంత - జయ భాగ్యవంత ||జయ||
అ.ప: దశరథాత్మజ వీర - దశకంఠ సంహార
పశుపతీశ్వర మిత్ర - పావనచరిత్ర ||జయ||
1చర: కుసుమబాణ స్వరూప - కుసుమకీర్తి కలాప
అసమసాహస శిక్ష - అంబుజదళాక్ష ||జయ||
2చర: సామగానవిలోల - సాధుజనపరిపాల
కామితార్థ ప్రదాత - కీర్తిసంజాత ||జయ||
3చర: సోమసూర్య ప్రకాశ - సకలలోకాధీశ
శ్రీ మహారఘువీర - సింధుగంభీర ||జయ||
4చర: సకల శాస్త్ర విచార - శరణజనమందార
వికసితాంబుజవదన - విశ్వమయసదన ||జయ||
5చర: సుకృతమోక్షప్రద - సాకేతపురవాస
భక్తవత్సలరామ - పురందరవిఠల ||జయ||

4 రాగం: జంఝూటి తాళం: ఆది

పల్లవి: కలియుగదలి హరినామవ నెనదరే కులకోటిగళు ఉద్ధరి సవహిరంగ
సులభద భక్తిగె సులభనెందెనిసువ
జలరుహ నాభన నెనెమనవే ||కలి||

1చర: స్నానవనరియెను, మౌనవనరియెను ధ్యానవ
నరియె నెందనయబేడ జానకీ వల్లభ దశరథ
నందన, గానలోలననెందెనె మనవే ||కలి||
2చర: మంత్రవనరియెను, యంత్రవనరియెను, తంత్రవ
నరియెనెంబేడ, దెన సంతత నిత్యానంద
నామవ, చింతెగళిల్లదే నెనె మనవే ||కలి||
3చర: అర్చిసలరియెను మెచ్చిన లరియెను
తుచ్ఛను నానెం దెనబేడ
అచ్యుతానంద గోవింద ముకుందన
యిచ్చె యిందలి నెనె మనవే ||కలి||
4చర: జపవొందరియెను, తపవొందరియెను, వుపవాసవ
నరియె నెందెనబేడ, అపారమహిమశ్రీ
పురందర విఠలన, ఉపాయదిందలి నెనె మనవే ||కలి||

5 రాగం: ఆనందభైరవి తాళం: ఆది

పల్లవి: శ్రీనివాస నీనే పాలసో, శ్రితజనపాల
గాలలోల శ్రీ ముకుందనే ||శ్రీనివాస||
అ.ప: ధ్యానమాళ్ప సజ్జనర మానదింపరిపాలప
